## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:24 | ఆదివారం అక్టోబర్ 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం:



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు.

2లో

## తిరుమలను వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోం:



2లో

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: మంత్రి తుమ్మల



ఖమ్మం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి తుమ్మల.
మధురానగర్‌లో నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్లు ప్రారంభం.
9, 12, 13, 14వ డివిజన్లలో అభివృద్ధి పనులు.

2లో

# ఢిల్లీలో నిరసనల వేళ..

## విజయ్‌తో రాహుల్ భేటీ



- తమిళనాడులో సీఎం విజయ్‌తో రాహుల్ గాంధీ భేటీ.
- విజయ్ నివాసంలో గంటపాటు రాజకీయ చర్చలు.
- అనంతరం కేఫ్‌కు వెళ్లిన ఇద్దరు నేతలు.
- చెన్నైలో విద్యార్థుల కార్యక్రమ ంలో రాహుల్ పాల్గొనను న్నారు.



2లో

## ఫ్లైదుబాయ్ ఘటన.. ఎన్ఐఏ కేసు నమోదు



ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై జరిగిన దాడి ఘటనపై 'జాతీయ దర్యాప్తు సంస్థ' కేసు నమోదు చేసింది. యాంటీ-హైజాకింగ్ చట్టం-2016, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం లోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విమాన హైజాక్ ప్రయత్నం వెనుక ఉన్న భారీ కుట్ర, భారత్‌పై దాడి జరిగే అవకాశం, ఆ కుట్రను ఎలా ప్లాన్ చేశారనే కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన విమానం కాక్‌పిట్‌లో స్మిత్ మచ్చుర్‌పై కోపైలట్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై వేర్వేరుగా దర్యాప్తు చేస్తున్నాయి.

## హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు

- పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధే నా బాధ్యత -- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- వచ్చే వర్షాకాలం వరకు సాగర్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

2లో

## పట్టభద్రుల మద్దతు కూడగట్టండి..

### కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.



# ఢిల్లీ ఆందోళనలు

### .. దీదీని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- ఢిల్లీ నిరసనల్లో మమతా బెనర్జీ సహా పలువురు నేతలు అదుపులోకి.
- కేజ్రీవాల్‌ను అడ్డుకుని పోలీసుల తరలింపు.
- ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ కూడా అదుపులోకి.
- జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారుల రాళ్ల దాడి చేసినట్లు సమాచారం.
- చండీగఢ్‌లో మనీశ్ సిసోదియా సహా పలువురి అరెస్టు.



2లో

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.. డిప్యూటీ సీఎం భట్టికి ఆహ్వానం

ఖమ్మం(కమాన్ బజార్): ఈ నెల 12న ఖమ్మం నగరం అల్లిపురం-కొత్తగూడెం గ్రామాల మధ్య తితిదే ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి, కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల.. భట్టిని శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందించారు.



# సంపాదకీయం

## ఈ బంగారు తల్లులు ఎందరికో స్ఫూర్తి



ఇటీవల జపాన్‌లోని ఐచీ నగోయాలో అట్టహాసంగా ముగిసిన ఆసియా క్రీడల్లో భారత్ అత్యద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. భారత క్రీడాకారులు 21 బంగారు పతకాలు సహా మొత్తం 85 పతకాలు సాధించి 140 కోట్ల మంది భారతీయులు గర్వపడేలా చేశారు. 2022లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో సత్తా చాటినట్లుగానే, ఈసారి జపాన్ ఏషియాడ్‌లోనూ మనవాళ్లు అదరగొట్టారు. గత దశాబ్దకాలంగా భారతదేశంలో క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహం కారణంగా మన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై నిలకడ ప్రదర్శన కనబరుస్తున్నారు. 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకున్న భారత మహిళల హాకీ జట్టు.. 44 ఏళ్ల తర్వాత ఈ ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకుంది. 17 ఏళ్ల కుముద్ మహోద్.. ఆర్చరీ మహిళల విభాగంలో స్వర్ణం గెలుచుకుని.. 1998 నుంచి ఆసియా క్రీడల్లో ఆర్చరీలో కొరియా మహిళల ఆధిపత్యానికి చెక్ పెట్టారు.

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ అనే చిన్న గ్రామం నుంచి వచ్చిన చికిత తానిపర్తి.. కాంపౌండ్ ఆర్చరీలో బంగారు పతకాన్ని గెలుచుకోవడం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం. ఆ కుటుంబం పడిన శ్రమకు, చేసిన త్యాగాలకు ఈ విజయం గొప్ప బహుమానం. అద్భుతమైన టాలెంట్ ఉన్న చికిత.. హరియాణాలోని సోనిపత్‌లో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో చేరి, కోచ్ వివేక్ కుమార్ ప్రోత్సాహంతో ఎంతో సాధన చేశారు. దీని ఫలితంగానే ఇవాళ ఆసియాడ్ ఆర్చరీలో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. ఇదే విభాగం నుంచి విజయవాడ అమ్మాయి జ్యోతి సురేఖ స్వర్ణం సాధించి మరెందరికో ఆదర్శంగా నిలిచారు.

ఇక, 400 మీటర్ల హర్డిల్స్ పరుగులో విథియా రామరాజ్ 42 ఏళ్ల నేషనల్ రికార్డును బద్దలు కొట్టారు. 1984 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో పీటీ ఉష రికార్డును అధిగమించారు. ఇలాంటి ఎన్నో కుటుంబాల కృషి ఫలితమే ఇవాళ మెరికల్లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నారు. మనందరం గర్వపడేలా చేస్తున్నారు. భారత్ సాధించిన 21 బంగారు పతకాల్లో సగం పతకాలను మహిళలే సాధించారు. వీరేమీ సకల సౌకర్యాలున్న నేపథ్యం నుంచో, బాగా డబ్బున్న కుటుంబాల నుంచో రాలేదు. వీరిలో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి.. వారి పరిస్థితులు సహకరించకపోయినా.. కష్టనష్టాలకు ఓర్చి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకుని వీరికి క్రీడల్లో శిక్షణ అందించారు.

క్రీడాకారుల కృషికి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్), టార్గెట్ ఏషియన్ గేమ్స్ గ్రూప్ (టాగ్++) వంటి పథకాల ద్వారా అండగా నిలిచింది. టాప్స్ పథకంలో భాగంగా వారికి జాతీయ కోచింగ్ క్యాంపుల్లో శిక్షణ, అంతర్జాతీయ స్థాయి ట్రైనింగ్ సెషన్స్‌తో పాటు విదేశాల్లోనూ శిక్షణ అందిస్తోంది. అవసరమైనచోట విదేశీ నిపుణులను, కోచ్‌లను, సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమిస్తోంది. అవసరమైన క్రీడాసామగ్రిని, శిక్షణ వసతులను సమకూర్చుతోంది. అంతేకాదు, ఖేలో ఇండియా పథకం ద్వారా 2,786 మంది క్రీడాకారులను వెన్నంటి ప్రోత్సహిస్తోంది.

ఈ ఆసియా క్రీడల్లో మన మహిళా క్రీడాకారులు.. ఆర్చరీ, హాకీ, క్రికెట్, అథ్లెటిక్స్‌లోనే కాకుండా అనేక క్రీడల్లో తమ సత్తా చాటారు. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్, బాక్సింగ్‌లో పర్వీన్ హుడా, లవ్లీనా బోర్గొహైన్, షూటింగ్‌లో నీరూ ధాండాతో పాటు టీం, మిక్స్‌డ్ ఈవెంట్లలోనూ మహిళా క్రీడాకారులు అద్భుతంగా రాణించారు.

దేశ ప్రాధాన్యతాంశాల్లో స్పోర్ట్స్‌కు కూడా కేంద్రం పెద్దపీట వేసింది. తాజా ఆసియాడ్ ఫలితాల నేపథ్యంలో మరింత ఉత్సాహంతో ముందడుగేయనుంది. అంతర్జాతీయ క్రీడల్లో మన ఆటగాళ్లు మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిరంతరం అండగా నిలబడుతూనే ఉంటుంది. అహ్మదాబాద్‌లో 2030లో కామన్‌వెల్త్ గేమ్స్ జరగనున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల నెరవేరే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్‌తో పాటుగా మరో 6 దేశాల బిడ్స్‌ను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం స్పష్టం చేసింది.

కాగా, రానున్న ఒలింపిక్ క్రీడల్లో, అంతర్జాతీయ పోటీల్లో సాధ్యమైనన్ని ఎక్కువ ఈవెంట్లలో మన క్రీడాకారులు పాల్గొనాలని 80వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి మోదీ సూచించారు. ఒలింపిక్ క్రీడల్లో దాదాపు 40 స్పోర్ట్స్, దాదాపు 325 ఈవెంట్లు ఉంటే, ఇందులో కనీసం మూడింట రెండొంతుల ఈవెంట్లలో కూడా భారతదేశం పాల్గొనలేకపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొన్నింటిలో కనీసం అర్హత కూడా సాధించలేకపోతున్నామన్నారు. 2036 నాటికి అన్ని క్రీడాంశాలపై దృష్టి సారించాలని యువతకు మోదీ పిలుపునిచ్చారు. దీంతో ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి సామర్థ్యాలకు సానబెట్టి 2036 ఒలింపిక్స్‌లో భారతదేశం వీలైనన్ని ఎక్కువ పతకాలను సాధించే దిశగా.. క్రీడామంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రపంచ క్రీడాపటంలో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే.. అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారికి మెరుగైన శిక్షణ అందించడం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడం అవసరం. ఇందుకోసం అన్ని వ్యవస్థల సమన్వయంతో క్రమబద్ధంగా ముందుకు సాగాలి.

క్రీడలు, యువజన వ్యవహారాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ గత 12 ఏళ్లలో దాదాపు 4 రెట్లు పెరిగింది. 2013--14లో రూ.1,219 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.4,480 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. భారత క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యాల్లో భాగంగా 2026--27 నుంచి 2030--31 వరకు 'ఖేలో ఇండియా' పథకాన్ని కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.29,054 కోట్లు కేటాయించింది. అథ్లెట్లు, పారా--అథ్లెట్లకు సహకారం అందిస్తూనే, ఆదివాసీ క్రీడలు, వెనుకబడిన ప్రాంతాల్లోని క్రీడాకారులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేలా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు 2021లో ప్రారంభించిన 'ఖేలో ఇండియా మహిళల (అస్మిత) లీగ్' ద్వారా ఇప్పటివరకు 700 నగరాల్లో, 38 ఈవెంట్లలో 3,500కు పైగా పోటీలు జరిగాయి. ఇందులో 6 లక్షలకు పైగా మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ఇవన్నీ భారత క్రీడాప్రతిభను వెలికితీస్తూ, వారిని దేశానికి ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహించేందుకు మోదీ సర్కారు చేపడుతున్న కార్యక్రమాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఐచీ నగోయా ఆసియాగేమ్స్, స్కాట్లాండ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ విజయాలు, మన మహిళా క్రీడాకారుల అద్భుత ప్రదర్శన.. క్రీడా రంగంలో భారత్ మరిన్ని శిఖరాలను అధిరోహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ విజయాల వెనుక క్రీడాకారుల కఠోర సాధన ఉంది, తల్లిదండ్రుల త్యాగం ఉంది, శిక్షకుల కృషి ఉంది. అందుకు తోడైన ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉంది.

భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన, పతకాలు సాధించిన మన బంగారు తల్లులు.. తమలాంటి లక్షలాది బాలికలకు 'నేనూ సాధించగలను' అనే నమ్మకాన్ని అందించారు. ఆ నమ్మకానికి అవకాశాలు కల్పించడం, ఆ అవకాశాలను విజయాలుగా మలచడం మనందరి బాధ్యత. ఇవాళ దేశం గర్వించేలా ఆడిన ఈ ఆడబిడ్డల స్ఫూర్తితో.. రేపు మరెందరో బాలికలు, యువతులు ప్రపంచం గర్వించేలా ఎదగాలి. వారి మెడలో పతకం మెరిసిన ప్రతిసారీ.. భారతదేశ కీర్తి కిరీటంలో మరో మణి చేరాలి. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో.. అక్టోబర్ 7న ఢిల్లీలో నిర్వహించిన బహిరంగ సభలో.. ప్రధానమంత్రి మోదీ 'వి విల్ డూ ఇట్' (మనం చేయగలం) అనే స్ఫూర్తిమంత్రాన్ని మనకిచ్చారు. దీని ప్రేరణతో మనమంతా కలిసి

## హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు

మొదటిపేజీ తరువాయి

హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గాల సభ్యులు , ముఖ్య నాయకులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల అభివృద్ధి, వార్డుల వారీగా ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, ప్రతి వార్డులో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అంతర్గత నిధుల కేటాయింపులో పరిమితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు నిధుల కొరత అడ్డంకిగా మారకుండా కృషి చేస్తానన్నారు.

### ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నా

రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పనిచేసే అవకాశం తనకు లభించిందని, ఆ బాధ్యతలకు తగిన విధంగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతటి బాధ్యతల్లో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండేది తానేనని స్పష్టం చేశారు.

వరుసగా ఏడుసార్లు ప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటికీ హైదరాబాద్‌లో అద్దె ఇంట్లోనే నివసిస్తున్నానని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నానని తెలిపారు.

తనకున్న సమయాన్ని పూర్తిగా ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, తనకు అప్పగించిన శాఖల సమర్థ నిర్వహణ కోసం వినియోగిస్తున్నానన్నారు. ఒక్క గంట కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసమే తపిస్తున్నానని చెప్పారు.

### ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తమ తమ స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రను సమర్థంగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## తిరుమలను వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోం:

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఉండే ప్రతి రాయి, చెట్టూ అన్నీ స్వామివారికే సొంతమని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి అన్నారు. మైసూరు మహారాజులు విరాళంగా అందించిన 7.5 ఎకరాల్లో యాత్రికుల సౌకర్యార్థం కర్ణాటక ప్రభుత్వం వసతి గదులు నిర్మించింది. సత్రాల నిర్వహణను టూరిజానికి బదలాయించేలా కర్ణాటక క్యాబినెట్ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని భాను ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. ధార్మికక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోబోమని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం (కమాన్ బజార్): ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 9,12,13,14వ డివిజన్ల పరిధిలోని మధురానగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజల ఐక్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు. నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా, ప్రతి డివిజన్‌లోనూ సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగంతోనే కాదు.. పౌరుల పూర్తి సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే నగరంలో సంపూర్ణ పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం నగరంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా, ఆనందంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బంగారం దుకాణంలో సైనైడ్ తిని చిన్నారి మృతి



హైదరాబాద్: చింతల్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. బంగారం దుకాణంలో సైనైడ్ తిని రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. జీడిమెట్ల ఠాణా పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7న బంగారం కొనుగోలుకు తల్లిదండ్రులతో కలిసి చిన్నారి (2) వెళ్లింది.బంగారం స్వచ్ఛత పరీక్షకు ఉపయోగించే సైనైడ్‌ను టేబుల్‌పై దుకాణం నిర్వాహకులు ఉంచారు. అదే సమయంలో సైనైడ్‌ను పొరపాటున తిన్న చిన్నారి.. అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చిన్నారిని సమీప ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. తమకు న్యాయం చేయాలంటూ బంగారం దుకాణం ఎదుట బంధువులు ఆందోళన చేపట్టారు.

## అహోబిలంలో మహాలయ అమావాస్య పూజలు

ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత ప్రహ్లాద వరద స్వామివార్లకు ఆలయముఖ ద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం చేశారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూప దీపాలతో మహా మంగళహారతి అందించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి విశేషాలంకరణలో స్వామి, అమ్మవారు పల్లకిపై కొలువుదీరి ఆలయ తిరువీధుల్లో విహరించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయ.

## ఢిల్లీలో నిరసనల వేళ..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ శనివారం తమిళనాడులో పర్యటించారు. టీవీకే చీఫ్, ముఖ్యమంత్రి విజయ్ తో భేటీ అయ్యారు. విజయ్ నివాసంలో ఈ సమావేశం జరిగిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

విజయ్-రాహుల్ గంటపాటు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. తర్వాత వారిద్దరు కలిసి సమీపంలోని కేఫ్‌కు వెళ్లారు. ఈ భేటీ అనంతరం రాహుల్ హోటల్‌కు వెళ్లిపోయారు. సాయంత్రం చెన్నైలోని ఐలాండ్ గ్రౌండ్స్‌లో జరగనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల గళం) కార్యక్రమంలో పాల్గొననున్నారు.

జన్‌జీకి కావాల్సింది.. ఈ ఎమర్జెన్సీ కాదు: శశిథరూర్

కొన్నిరోజులుగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి విపక్ష నేతలు దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు చేస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారంతా పట్టుబడుతున్నారు. ఈ ఆందోళనలకు రాహుల్ నేతృత్వం వహిస్తున్నారు. టీవీకే పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ.. ఢిల్లీలో నిరసనల విషయంలో మాత్రం దూరంగానే ఉంటూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే విజయ్ (ఎఅయిఖఎ)తో రాహుల్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో సీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమాలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. సీజేపీకి మద్దతుగా నిరసనలు తెలుపుతున్న విపక్ష నేతలను కట్టడి చేస్తున్నారు. ఈ క్రమంలో సౌత్ అవెన్యూలోని ఓ బస్టాప్ వద్ద నిరసన తెలుపుతున్న టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ (మీఖఎఖ్ఖు ధీఖఅవతీయవవ) సహా ఆమె పార్టీ నేతలు డెరెక్ ఓబ్రియన్, డోలా సేన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసు వాహనంలో అక్కడి నుంచి తరలించారు.

## ఢిల్లీ ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి

ఏఐఎస్ఏ చీఫ్ నేహా బోరా, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యతోపాటు సామాజిక కార్యకర్తలు ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్‌లను ఐఎన్ఏ మార్కెట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆకాశవాణి, జంతర్ మంతర్ వద్ద నిరసన చేస్తున్న వారిని నిలువరించేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వారిపై ఆందోళనకారులు రాళ్ల దాడి చేసినట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### పోలీసుల అదుపులో కేజ్రీవాల్..

సీజేపీ పిలుపు మేరకు నిరసనలో పాల్గొనేందుకు ప్రయత్నించిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంటి నుంచి జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న సమయంలో అడ్డుకొని అక్కడి నుంచి తీసుకెళ్లారు. అయితే, పోలీసు చర్యలను ఆప్ తీవ్రంగా ఖండించింది. మూడుసార్లు దిల్లీ సీఎంగా సేవలందించిన వ్యక్తితో పోలీసులు దారుణంగా వ్యవహరిస్తారా? అని ఆప్ నేత ఆతిశీ ప్రశ్నించారు.

సీఈసీకి వ్యతిరేకంగా ఆమ్‌ఆద్మీపార్టీ చండీగఢ్‌లో ఆందోళనలు చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మనీశ్ సిసోదియా సహా పలువురు నేతలను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనగర్‌లోనూ నేషనల్ కాంగ్రెస్, పీడీపీ నేతలు ర్యాలీ నిర్వహించగా పోలీసులు అడ్డుకున్నారు.

సీజేపీ ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సెంట్రల్ దిల్లీలో ఆంక్షలు కొనసాగుతున్నాయి. నిర్దేశిత ప్రాంతాల్లో వాహన రాకపోకలను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ క్రమంలో తుగ్లక్ రోడ్డు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు (జష్ట్రుఅఎతీఖఎఖఎబ) వెల్లడించారు. కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదేనని స్పష్టంచేశారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన తరువాత సహచర మంత్రులతో సీఎం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి చేసి, రెగ్యులర్ పాలనలోకి వెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 100శాతం గెలవాల్సిందేనని చెప్పారు. మంత్రులు మరింత చురుగ్గా ఉండటంతోపాటు, కూటమి అభ్యర్థుల విజయానికి ఏవిధంగా ముందుకెళ్లాలన్న దానిపై దిశానిర్దేశం చేశారు.

## జగన్ అక్రమాస్తుల కేసులపై హైకోర్టులో ఈడీ పిటిషన్



హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. రోజువారీ విచారణ జరిపి వేగంగా తేల్చాలని పిటిషన్‌లో పేర్కొంది. జగన్ సహా నిందితులందరినీ వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కోరింది. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్ ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొంది. సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు తేలకపోవడంతో విచారణ ముందుకు వెళ్లడం లేదని తెలిపింది. ఆర్థిక నేరాలను దేశ ఆర్థిక ఆరోగ్యానికే ముప్పుగా పరిగణించాలని కోర్టుకు విజ్ఞప్తి చేసింది. జగన్ కేసులు త్వరగా తేల్చాలని గతంలోనూ ఈడీ పిటిషన్ దాఖలు చేసినట్లు హైకోర్టు గుర్తించింది. హరిరామజోగయ్య, ఇతరుల పిటిషన్లతో కలిపి ఈడీ పిటిషన్ జతచేయాలని ఆదేశించింది. అన్ని పిటిషన్లను కలిపి ఈ నెల 13న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

## పాకల బీచ్‌లో విషాదం.. ఇద్దరు యువకుల మృతి

సింగరాయకొండ: ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో విషాదం చోటు చేసుకుంది. సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి చెందగా.. మరో ఇద్దరు గల్లంతయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కాపురం జిల్లా కనిగిరి మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన 65 మంది పలు వాహనాల్లో సముద్ర తీరానికి వచ్చారు. వారిలో ఏడుగురు సముద్రంలో స్నానం చేస్తుండగా.. అలల ఉద్ధృతికి కొట్టుకుపోయారు. నారాయణ, విష్ణు అనే యువకులు గల్లంతుకాగా.. మరో ఐదుగురిని స్థానిక మత్స్యకారులు, మెరైన్ పోలీసులు ఒడ్డుకు

## వల్లభాపురం శ్రీ పశుపతినాథ్ ఆలయంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా
- మహిళల ఆటపాటలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు

ఎల్కతుర్తి, అక్టోబర్ 10(జనసముద్రం)





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయం ఆవరణలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, గ్రామస్తులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఒకచోట ఏర్పాటు చేశారు.అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. 'చిత్తు చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ' వంటి పాటలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహిళల కోలాహలం, ఆటపాటలు, భక్తి గీతాలతో వేడుకలు సందడిగా సాగాయి.చిన్నారులు, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ప్రకృతిని పూజించడం, పూలకు ప్రాధాన్యతనివ్వడం విశేషమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.పూలతో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను కొలవడం ద్వారా కుటుంబాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని మహిళలు భక్తితో ప్రార్థించారు.తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసేలా వేడుకలను నిర్వహించారు.బతుకమ్మ ఆటపాటల అనంతరం మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమలు అందించుకొని ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గౌరమ్మ ఆశీస్సులతో మహిళలంతా నిత్య సుమంగళులుగా, సౌభాగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నారు.ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని గౌరమ్మకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకలతో వల్లభాపురం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయత వెల్లివిరిశాయి.సంప్రదాయ పండుగలను ఆలయ ప్రాంగణంలో సామూహికంగా నిర్వహించడం ద్వారా గ్రామంలో భక్తిభావం, సాంస్కృతిక చైతన్యం మరింత పెరుగుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భవనా ఋషి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఘనంగా భారీ బతుకమ్మ వేడుకలు.. మహిళలకు ప్రత్యేక ఆహ్వానం

- నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో సంబరాలు..
- ప్రత్యేక అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మీ హాజరు

జన సముద్రం న్యూస్ । నల్లగొండ । అక్టోబర్ 10




తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మునుగోడు నియోజకవర్గంలో భారీ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 11 ఆదివారం సాయంత్రం 5 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో ఈ బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మీ గారు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ఐక్యతకు ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుంది. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సామూహికంగా జరుపుకునే ఈ పండుగను మునుగోడు నియోజకవర్గంలో మరింత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువతతో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.మహిళల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడంతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.పండుగ వాతావరణంలో మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

కావున మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు వారి కుటుంబ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ భారీ బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రత్యేకంగా కోరుతున్నారు

## తాబేళ్ళు చేపల వేటలో చెరువులో మునిగి యువకుడి మృతి..

- మృతదేహం వెలికితీసిన
- 17వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి ప్రశంసలు.
- వెంకటాపూర్లో విషాదం

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10






చేపలు, తాబేళ్లు పట్టేందుకు స్నేహితులతో కలిసి చెరువులోకి వెళ్లిన ఓ యువకుడు నీటమునిగి ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో జరిగింది.

వెంకటాపురం గ్రామానికి చెందిన మోతే ఎల్లయ్య, ఎల్లవ్వ దంపతుల కుమారుడు మోతే కిరణ్.. స్నేహితులతో కలిసి చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో లోతైన ప్రాంతానికి వెళ్లి నీటమునిగాడు. నిన్న గాలింపు చేపట్టినా ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం మోతె కిరణ్ మృతదేహాన్ని సిఐఓ వెంకటేష్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు 17వ ఐఆర్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి సి జె పి చటర్జీ అసిస్టెంట్ సిఎంటి రాందాస్ ఇంచార్జ్ శ్రీనివాస్

హెఇంచార్జ్ ఆర్ ఎస్ ఐ శేఖర్ ఆదేశాల మేరకు సర్దాపూర్ 17వ బెటాలియన్ డి.ఎస్.పి రాందాస్ ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, చాకచక్యంగా వెలికితీశారు.

గంటల వ్యవధిలోనే ఆపరేషన్ పూర్తి.చేసి ఎస్డిఆర్ఫ్ బృందం సాహసానికి అధికారులు అభినందనలు తెలిపారు, క్లిష్టమైన సమయంలో వేగంగా స్పందించి, ఎంతో బాధ్యతాయుతంగా రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేసిన డి.ఎస్.పి రాందాస్ ఆర్ఎస్ఐ శేఖర్ బృందం పనితీరును ఉన్నతాధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో సిబ్బంది ప్రదర్శించిన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సంసిద్ధత ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్ హుటాహుటిన హైదరాబాద్ నుండి ఎస్సై రమేష్ స్టేషన్ నుండి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కిరణ్‌కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కిరణ్ మృతితో భార్యాపిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది

## మంత్రి జూపల్లి ని, ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి శరన్నవరాత్రోత్సవ వేడుకలకు ఆహ్వానించిన

- మార్కండేయ యువజన సంఘం నాయకులు

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్





ఆమనగల్లు పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర సమేత శివ భక్త మార్కండేయ దేవాలయంలో జరిగే రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవ ఆహ్వాన కరపత్రికను మంత్రి జూపల్లి కృష్ణారావును, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని, అదేవిధంగా తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులో వారి వారి గృహములలో మర్యాదపూర్వకముగా కలిసి మార్కండేయ దేవాలయంలో పది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే పూజా కార్యక్రమాలను వారికి వివరించి అనంతరం యువజన సంఘం నాయకులు వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంగలి శ్రీధర్, గుద్దేటి మహేష్, రాజ్ కుమార్,గుర్రం దినేష్, మార్కండేయ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూమిని కాపాడాలి.. పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- 439 పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించాలి

ఎల్కతుర్తి అక్టోబర్ 10(జనసముద్రం)



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 439లో ఉన్న పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ పంచరాయి భూమి సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్షుడు కామేరా లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.260 మంది పేదల జీవనోపాధికి ముప్పు ఈ సందర్భంగా కామేరా లక్ష్మణ్ మాట్లాడుతూ.. పంచరాయి భూమిని సాగు చేసుకుంటూ సుమారు 260 మంది నిరుపేద కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఈ భూమిని కేటాయించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.భూమిని కోల్పోతే పేద కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు భూమి కేటాయింపు అంశాన్ని పరిశీలించి నిరుపేదల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.పంచరాయి భూమిని కాపాడి దానిపై ఆధారపడి జీవిస్తున్న 260 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ నిరసనలో సంఘం ఉపాధ్యక్షురాలు జూపాక రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి గడ్డం సంధ్య గడ్డం పూలమ్మ గడ్డం సులోచన కమిటీ సభ్యులు అక్కు సాంబయ్య గుంటి నారాయణ జాజల రాములు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా రేణుకుంట్ల సాంబయ్య పింగిలి సదానందం రాధమ్మ, సమ్మయ్య తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది వేతన బకాయిలపై యూనియన్ పోరుబాట

- అక్టోబర్ 13 నుంచి ఆందోళనకు సిద్ధం.. పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్
- నాచారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా

10 అక్టోబర్ (జనసముద్రం న్యూస్ :


TELANGANA MEDICAL CONTRACT EMPLOYEES & WORKERS UNION
(Regd. H-52, Affiliated To AITUC)
# 3-5-912, 3rd Floor, AITUC State Office, Satyanarayana Reddy Bhavan, Himayathnagar, Hyderabad-500029.
President: MD. YOUSUF Cell: 99493 60018, 70137 22433
Working President: M. LAXMI BAI Cell: 81421 75101, 90691 89227
General Secretary: M. NARSIMHA Cell: 90599 64966, 94407 24804
Dy. General Secretary: HASEENA BEGUM Cell: 95421 89512, 78619 39069
తేది:08.10.2026

వైద్య రంగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. నెలల తరబడి జీతాలు అందక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు తక్షణమే స్పందించాలని యూనియన్ కోరింది.యూనియన్ ప్రతినిధులు విడుదల చేసిన లేఖ ప్రకారం, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెండు నుంచి నాలుగు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి సకాలంలో జీతాలు అందకపోవడం వల్ల కుటుంబ పోషణ, రోజువారీ ఖర్చుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సెప్టెంబర్ 24న జరిగిన యూనియన్ సమావేశంలో చర్చించి, పెండింగ్ వేతనాల చెల్లింపుపై సంబంధిత అధికారులను కోరాలని నిర్ణయించినట్లు లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

అక్టోబర్ 13, 2026 నుంచి ధర్నా లేదా సమ్మె చేపట్టనున్నట్లు యూనియన్ లేఖ ద్వారా అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చింది. ఉద్యోగుల సమస్యలను గుర్తించి, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, ఇకపై ప్రతి నెలా నిర్ణీత సమయంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

- మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్లు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమనగల్లు మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పూలను అందంగా పేర్చి, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాలు ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, మహిళల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ రాబోయే తరాలకు వారసత్వంగా అందించాలని కండె హరిప్రసాద్. పిలుపునిచ్చారు.

## మురళి కార్తీక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటల




### మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మల్కాజిగిరి ఎంపీ

మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్: అక్టోబర్ 10

కుషాయిగూడ సమీపంలో ఈ నెల 6వ తేదీ రాత్రి 11:45 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బండ్లగూడ రామలింగేశ్వర కాలనీకి చెందిన పబ్బోజు మురళి కార్తీక్ మృతి చెందారు.

ఈ నేపథ్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మృతుడి నివాసానికి వెళ్లి, ఆయన తండ్రి విజయేందర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, కీసర అధ్యక్షుడు బాలరాజ్, దమ్మాయిగూడ అధ్యక్షుడు నరేష్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

మురళి కార్తీక్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

# వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**•బతుకమ్మ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే నాయిని బహుమతుల ప్రదానం**

**హనుమకొండ, అక్టోబర్ 10 (జనసముద్రం)**

హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి దేవాలయం (వేయి స్తంభాల గుడి) ప్రాంగణంలో పరాభవ నామ సంవత్సర బతుకమ్మ వేడుకలు శనివారం మహా వైభవంగా ప్రారంభమయ్యాయి. గత 50 సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణంలో కులమతాలకు అతీతంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా వేలాది మంది మహిళలు తరలివచ్చి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆటపాటలతో సందడి చేశారు. తంగేడు, గునుగు తదితర రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, వాటిపై అలంకరించిన గౌరమ్మలతో ఆలయ ప్రాంగణం పూలవనంలా మారింది. మహిళలు నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించుకుని జానపద గీతాలు ఆలపిస్తూ, కోలాటాలు ఆడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా బతుకమ్మ



సంబరాల్లో పాల్గొన్నారు. 'ఒక్కేసి పువ్వేసి చందమామ' వంటి సంప్రదాయ బతుకమ్మ పాటలతో వేయి స్తంభాల ఆలయ పరిసరాలు మార్మోగాయి. విద్యుత్ దీపాల కాంతులతో దేవాలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోగా, శిల్పకళా సౌందర్యం మధ్య బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నగర పాలక సంస్థ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గత పదేళ్లుగా రాదే శ్యామ్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా మహిళలు పోటీల్లో పాల్గొని తమ గానంతో ప్రేక్షకులను అలరించారు. రాదే శ్యామ్ సాహితీ సంస్థ గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆయన సతీమణి నీలిమ బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రథమ బహుమతిని పంచనేని సుమ, ద్వితీయ బహుమతిని కట్టా సౌజన్య, తృతీయ బహుమతిని అంబటి గాయత్రి అందుకున్నారు. ఇతర ప్రతిభ కనబరిచిన మహిళలకు కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి ధరణికోట అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రసాద పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాదే శ్యామ్ సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు పల్లం రమేష్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, బక్కి సతీష్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పుప్పాల ప్రభాకర్, బోడా డిన్నా, దేవాదాయ శాఖ సిబ్బంది, పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

**టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్**

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అల్వాల రవి**

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలను అణచివేయడానికి అరెస్టులు, ఇతర నిర్బంధ చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ప్రజల నిరసనలను అణచివేయాలని ప్రయత్నించినంత మాత్రాన ప్రజల అసంతృప్తిని ఆపలేరని పేర్కొన్నారు. ప్రజల ఓట్లను తొలగించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా దాదాపు 20 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కీలకమని, అర్హులైన ఓటర్ల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పుల పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు నష్టం కలిగించకూడదని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా సంబంధిత అధికారులు వ్యవహరించాలని శీతల రోషపతి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో



వ్యక్తమవుతున్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వెంకన్న, రాజేష్, నాగరాజు, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
టీఎన్‌టీయూసీ, హుజూర్‌నగర్

# కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**•14,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి**

**•డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్**

**మార్కాపురం, అక్టోబర్ 10 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) వద్ద గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి సంఘీభావం తెలిపారు. నిరసన చేస్తున్న ఉద్యోగులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న సుమారు 14,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి





కోరారు. స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర పారామెడికల్ సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం దురదృష్టకరమన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ వేతనాన్ని వెంటనే పునరుద్ధరించాలని, పారామెడికల్ పోస్టుల భర్తీకి రెగ్యులర్ నియామక నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత 10 నుంచి 16 సంవత్సరాలుగా ఉద్యోగులు ప్రజలకు నిరంతరంగా వైద్య సేవలు అందిస్తున్నారని, ముఖ్యంగా కోవిడ్-19 సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు విశేష సేవలందించారని ఆయన గుర్తుచేశారు. అయినప్పటికీ వారికి ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.

నల్ల రిబ్బన్లు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలుస్తుందని డాక్టర్ షేక్ మహబూబ్ వలి స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులకు పూర్తి వేతనాలు అందేలా, ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, జజ్జల జి. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా పూల పండుగల వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 10.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. దీనిలో భాగంగా పినపాక మండల కేంద్రంలోని రామాలయం నందు జరిగిన బతుకమ్మ వేడుకల్లో గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు పలువురిని ఆకట్టుకున్నాయి. మండల వ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో పల్లెలన్నీ పూల పరిమళాలతో పులకించిపోతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పండుగ సంబరాల్లో పాల్గొంటున్నారు.

వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు వేడుకలకు సిద్ధమవుతున్నారు.



గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, దేవాలయాల పరిసరాలు, వీధుల్లో బతుకమ్మల సందడి కనిపిస్తోంది. మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో పండుగకు మరింత శోభను తీసుకొస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ప్రారంభం కావడంతో పండుగ వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో వేడుకలు మరింత ఉత్సాహంగా సాగనున్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహిళలు బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకుంటున్నారు. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే ఈ పూల పండుగతో పినపాక మండలం పల్లెపల్లెలో సందడి నెలకొంది.

# తిమ్మాపూర్‌లో అబ్బురపరిచిన నాలుగు అడుగుల సొరకాయ!

**•జగిత్యాల జిల్లాలో వింత కాయ.. ఆసక్తిగా తిలకించిన గ్రామస్తులు**

**(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా , అక్టోబర్ 10:**

సాధారణంగా సొరకాయలు ఒకటి నుంచి ఒకటిన్నర లేదా రెండు ఫీట్ల పొడవు మాత్రమే పెరుగుతుంటాయి. కానీ, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఏకంగా నాలుగు ఫీట్లకు పైగా పొడవు పెరిగిన సొరకాయ అందరినీ అబ్బురపరిచింది. గ్రామానికి చెందిన మోతే ప్రదీప్



ఇంటి వద్ద పెరటి తోటలోని పందిరికి ఈ భారీ సొరకాయ కాయడంతో స్థానికంగా ఆసక్తికరంగా మారింది. సాధారణ సొరకాయలతో పోలిస్తే అసాధారణ పొడవుతో పెరిగిన ఈ కాయను చూసేందుకు రైతులు, గ్రామస్తులు ఆసక్తి చూపించారు. తమ ఇళ్లలోనూ కూరగాయలు పండించే వారు సైతం ఈ సొరకాయను ఆసక్తిగా తిలకిస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతే ప్రదీప్ మాట్లాడుతూ.. ఎలాంటి రసాయన మందులు వినియోగించకుండా, ఇంటి వద్ద ఉన్న పెరటి తోటలోనే సొరకాయ మొక్కను పెంచినట్లు తెలిపారు. సహజ పద్ధతుల్లో పెంచిన మొక్కకు పందిరిపై నాలుగు అడుగులకు పైగా పొడవున్న సొరకాయ కాయడం ఆనందంగా ఉందన్నారు. ఇంటి పెరట్లోనే సాగు చేసిన కూరగాయ మొక్కకు ఇంతటి భారీ కాయ రావడం విశేషమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10, 2026:**

జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బద్రి హరీష్ తన పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజున మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ ఆర్ సి ఎస్, రక్త నిధి కేంద్రంలో పదవసారి రక్తదానాన్ని స్వచ్ఛందంగా చేయడం జరిగింది, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బద్రి హరీష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం తనకెంతో ఆనందంగా ఉందని, రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు, అనంతరం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తల సేమియా, సికిల్ సెల్, పిల్లలకు, తల్లిదండ్రులకు పండ్ల పంపిణీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ నుంచి కాకతీయ ప్రధాన కాలువకు సాగునీటి విడుదల

**•సహకరించిన జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మెట్‌పల్లి, అక్టోబర్ 10:**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) నుంచి కాకతీయ ప్రధాన కాలువకు సాగునీటిని విడుదల చేయించడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు కోరుట్ల నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి లిగౌరవ శ్రీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు ఎల్‌ఎండీ ఎగువన ఉన్న కాకతీయ ప్రధాన కాలువ ఆయకట్టు పరిధికి సాగునీటి అవసరాల నిమిత్తం లి2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

ఈ నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి అవసరాలు తీరేందుకు దోహదపడనుంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటి విడుదలకు సహకరించిన జువ్వాడి నర్సింగరావుకు కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కెర సతీష్ కుమార్ తదితరులు జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరుస దొంగతనాలకు చెక్ 4 సభ్యుల అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

**రూ.21 లక్షలకు పైగా చోరీ సొత్తు స్వాధీనం**

**జన సముద్రం న్యూస్. దేవరకొండ. జిల్లా. నల్గొండ నల్గొండ:**

జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వరుస చోరీల కేసులను నల్గొండ పోలీసులు ఛేధించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో నాంపల్లి సర్కిల్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మర్రిగూడ, చింతపల్లి పోలీసులు నలుగురు అంతర్ జిల్లా దొంగలను అరెస్ట్ చేశారు. వారి నుండి 11 తులాల బంగారం, 1.5 కిలోల వెండి, 2 బైకులు, 5 మొబైల్ ఫోన్లు మొత్తం రూ. 21.05 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు

1. బొల్లెమోని అంజి స్వామి (29) – వనపర్తి
2. శివకుమార్ శివయ్య (23) – బోరబండ, హైదరాబాద్
3. సంపంగి రాజు రాము (30) – వనపర్తి
4. గోపి అరుణ్ కుమార్ (23) – మహబూబ్ నగర్

విచారణలో నిందితులు సంచలన విషయాలు చెప్పారు. పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడేవారు. జల్సాలకు, అప్పులు తీర్చడానికి, విలాసవంతంగా బతకడానికి 2019 నుండి




2025 వరకు వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ జిల్లాలోని మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడ్, దేవరకొండ, కనగల్, సకిరేకల్ సహా 9 చోట్ల చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారు.

ఈ కేసును ఛేధించిన మర్రిగూడ ఎస్ ఐ బి . రాంబాబు, చింతపల్లి ఎస్ ఐ ఎం . రామ్మూర్తి మరియు సిబ్బందిని దేవరకొండ డి ఎస్పీ ఎం .వీ . శ్రీనివాసరావు అభినందించారు.

ప్రజలకు పోలీసుల సూచన ఇళ్లకు తాళం వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డి ఎస్పీ సూచించారు

# మాచర్ల నియోజకవర్గం నిర్వహక దళ్ సభ్యుడిగా గంధం మల్లయ్య ఎన్నిక

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 10;**

స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సరావుపేట పార్లమెంట్, మాచర్ల నియోజకవర్గం నిర్వహక దళ్ సభ్యుడిగా వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బాలబోయిన లక్ష్మయ్య మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎమ్మెల్సీ రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు చల్ల రోశయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 10:**

ఎమ్మెల్సీ రమాదేవిని శనివారం తిరుపతిలో కడప జిల్లా బిసి సంఘ ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్ల రోశయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమాదేవి మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గం ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు



# మహాలయ అమావాస్య సందర్భంగా

**•కీ.శే. బొమ్మి రాములమ్మ జ్ఞాపకార్థం అద్భుత అన్నదానం**
**•కోడలు :శాంతకుమారి,**
**•అల్లుడు :జల్లి. సుబ్బారాయుడు,**
**• జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బొంత వారి పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు బొమ్మి రామయ్య గారి ధర్మపత్ని శ్రీమతి కీర్తిశేషులు బొమ్మి రాములమ్మ గారి జ్ఞాపకార్థం ఓబులవారిపల్లె మండలంలోని పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 10. 10.2026 మూడు పూటలా బొమ్మి వారి కుటుంబ సభ్యులు అవసాని వారి కుటుంబ సభ్యులు, జల్లి వారి కుటుంబ సభ్యులు, రాజబోయిన వారి కుటుంబ సభ్యులు సింగమాల వారి కుటుంబ సభ్యులు, ఆవుల వారి కుటుంబ సభ్యులు మరియు వారి మనవళ్లు, మన వరాళ్లు, జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చేరుకొని కీర్తిశేషులు రాములమ్మ గారి జ్ఞాపకార్థం ఆశ్రమంలో అందరి ఆకలి తీర్చారు అన్నదాన కార్యక్రమం

కుమారుడు శివయ్య కోడలు లక్ష్మమ్మ కుమారుడు నారాయణ, కోడలు( లేటు) శాంతి కుమారి, కుమార్తె అవసాని సంపూర్ణ అల్లుడు అవసాని నరసింహులు కుమార్తె జల్లి ఈశ్వరమ్మ అల్లుడు జల్లి శివయ్య కుమార్తె రాజబోయిన జయమ్మ అల్లుడు రాజబోయిన కృష్ణమూర్తి కుమార్తె సిగమాల లక్ష్మమ్మ అల్లుడు సి గ మాల వెంకటసుబ్బయ్య కుమార్తె ఆవుల అనసూయ అల్లుడు ఆవుల హరినాథ్ మరియు మనవళ్ళు అబ్రహాం లింకన్, వారి ప్రసాద్ డాక్టర్ కృష్ణ తేజ నిఖిల్ రాకేష్ నవనీత్ విష్ణు రాహుల్ మరియు మనవరాళ్లు సుజాత, లతా, సుస్మిత కృష్ణప్రియ వెన్నెల కల్పనా లోకేశ్వరి నికిత దయాన స్వీటీ శివాని శివరంజని ఝాన్సీ పై వారందరూ కీర్తిశేషులు శ్రీమతి బొమ్మి రాములమ్మ జ్ఞాపకార్థం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు పై వారందరి చేతులు మీదుగా ప్రత్యేకంగా వడ్డించి అందరి ఆకలి తీర్చి కీర్తిశేషులు , బొమ్మి రాములమ్మ వారికి ప్రత్యేక నివాళులు తెలిపారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కీర్తిశేషులు బొమ్మి రాములమ్మ వారికి ప్రత్యేక నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగా పాల్గొని అందరికీ శుభ్రత సూచనలు అందించి అందరికీ కాస్మెటిక్ కొరకు నగదు పంపిణీ చేశారు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా మరియు ప్రింట్ మీడియా ప్రత్యేకంగా పాల్గొన్నారు వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు

# గుడివాడ రూరల్ మండలంలో....

## రూ.43 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.

నూజెల్ల, చిరిచింతల, సేరి దింటకుర్రు గ్రామాల్లో..... రోడ్ల పనులు ప్రారంభం

పల్లె పండుగ 3.0 నిధులతో గుడివాడ రూరల్ మండలంలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము శనివారం సాయంత్రం ప్రారంభించారు.

మండలంలోని నూజెల్ల గ్రామంలో రూ.7లక్షలు, చిరుచింతల గ్రామంలో రూ.18 లక్షలు, సేరిదింటకుర్రు గ్రామంలో రూ.18 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ప్రజలు భూమి పూజ నిర్వహించి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా గుడివాడ నియోజకవర్గంలో సుమారు రూ.9 కోట్ల నిధులతో గ్రామాల్లో పెద్ద ఎత్తున రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

అభివృద్ధి అనేది కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించాలని, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే తమ సంకల్పమని స్పష్టం చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఎండిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ సూరిబాబు,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, దగ్గుమిల్లి బద్రి, గోరిపత్తి సుబ్బారావు, పెద్దిపోయిన రాజు, నిమ్మగడ్డ సత్యసాయి, సురపనేను చిన్నబాబు, ఠాగూర్, కైలే రంజిత్ కుమార్,వా. సూరిబాబు.....నూజేల్ల గ్రామ నాయకులు గోగులమూడి నాగరాజు, సుబ్బారావు, రామకృష్ణ, నాగేశ్వరరావు, సుభాని,..చిరిచింతల నాయకులు:- తోట సురేష్ బాబు, తోట నిర్మల కుమారి, చిన్నం సర్జన్, సరిహద్దు ఆంజనేయులు, తోట లక్ష్మణ్ కుమార్, నాగేష్,శేరి దింటకుర్రు నాయకులు:- మేడేపల్లి వెంకటేశ్వరరావు, మెండం వీర్రాజు, కునుకుమాటి విజయ్,జనసేన నాయకులు:- రేమల్లి నాగబాబు, వా. నవీన్, పూర్ణచరణ్, పొట్లూరి రాధాకృష్ణ, కోట నాగేశ్వరరావు, వ్యాసం శివరామకృష్ణ, మామిడిపల్లి శీను, రఘు, పలువురు కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాచర్ల ప్రీమియర్ లీగ్‌కు విశేష స్పందన..

**•మండవ రవి సేవా స్ఫూర్తి పై కంభంపాటి అనిల్ కుమార్ ప్రశంసలు**

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 10;

మాచర్ల పట్టణంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి ఆధ్వర్యంలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాల క్రీడా మైదానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా నిర్వహించిన 20వ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంభంపాటి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ,



యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా మండవ రవి చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు...

మండవ రవి సేవా కార్యక్రమాలు కేవలం క్రీడలకే పరిమితం కావు.. ఎన్నో సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్న సేవా మనస్తత్వం కలిగిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. రవి చేస్తున్న సేవలను దగ్గరగా గమనించిన వ్యక్తిగా, ఆయనకు ప్రజల పట్ల ఉన్న ఆప్యాయత, సమాజం పట్ల ఉన్న బాధ్యత తనకు బాగా తెలుసని వెల్లడించారు. మండవ రవి భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. యువతకు ప్రోత్సాహం అందిస్తూ, క్రీడాకారులకు మంచి వేదిక కల్పిస్తున్న మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ మరింత విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం.. సేవకు ప్రాధాన్యం.. ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పం

మండవ రవి ఆధ్వర్యంలో సాగుతున్న ఈ కార్యక్రమం మాచర్లలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది అని కంభంపాటి అనిల్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం కూడా పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణే భావితరాలకు రక్షణ

**•ప్రకృతి ప్రేమికుడు సత్యనారాయణ**

మొగల్తూరు అక్టోబర్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

ప్రకృతిని సంరక్షిస్తేనే భావితరాలు రక్షించబడతాయని అడవి సృష్టికర్త మరియు ప్రకృతి ప్రేమికుడు దుశర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. మొగల్తూరు మండలం మోళ్ళపర్రు గ్రామంలో శ్రీ మత్స్య నారాయణ స్వామి దేవాలయం వద్ద గ్రామ వికాస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం జరిగింది. తొలుత కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేదునూరి వెంకట సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛ సాగర్ - సురక్షిత సాగర్ కార్యక్రమం ద్వారా సముద్ర తీరం వెంబడి ప్లాస్టిక్ మరియు వ్యర్థపదార్థాలను తొలగించామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దుశర్ల సత్యనారాయణ



మాట్లాడుతూ ప్రకృతి ఆరాధనే దైవారాధనగా జీవిస్తూ, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతయని అన్నారు. సముద్రం తీరం వెంబడి సునామీలను సైతం తట్టుకునే మొక్కలను పెంచే విధంగా ప్రణాళిక రూపొందించాలని వారు కోరారు. తదనంతరం ప్రధాన వక్తగా విచ్చేసిన గోదావరి విభాగ్ గ్రామ వికాస్ సంయోజక్ చింతాకుల గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతి మనదని, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను అధిక సంఖ్యలో నాటాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వారు తెలియజేశారు. సభా కార్యక్రమం అనంతరం పేరుపాలెం సౌత్ నుండి కేపీ పాలెం సౌత్ మినీ గోవా వరకు 9 కిలోమీటర్లు మేర 5000 సీడ్ బాల్స్ వెదజల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజ్జి మహేష్, రుద్రరాజు మధుసూదన నాగరాజు, కంకటాల గంగయ్య, పులపర్తి మోహన్ అర్జునుడు, కటికల బాలాజీ, ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, సత్తినేని త్రిమూర్తులు, వలవల వెంకటేశ్వరరావు, తిరుమాని పరమేశ్వరరావు, కొల్లాటి గోపాలకృష్ణ, కోపనాతి ఏడుకొండలు మరియు గ్రామ వికాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం





**•96 మంది లబ్ధిదారులకు రూ 91 లక్షల 90 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం అక్టోబర్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

భీమవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 96 మంది లబ్ధిదారులకు రూ 91,90,675 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు భీమవరం నియోజక వర్గంలో 1156 మంది లబ్ధిదారులకు రూ 9,36,06,081ల సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి -- మెట్‌పల్లి

మెట్‌పల్లి: మెట్‌పల్లిలోని వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీహరి, కరస్పాండెంట్ వేణుగోపాల్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులంతా కలిసి బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



# కోతులు, కుక్కల బెడదను అరికట్టండి

**పట్లవీడు, యర్రబాలెం గ్రామాల ప్రజల విన్నపం**

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 10;



మా గ్రామాలలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, చిన్న పిల్లలపై పలు మార్లు దాడులు చేయడం జరిగిందని, ఇళ్ళపై దాడి చేసి భయ భ్రాంతులు కి గురి చేస్తున్నాయని వాటి బెడద నుంచి తమను కాపాడాలని వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం గ్రామాల ప్రజలకు అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# తండోపతండాలుగా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తులు...



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు



భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# నిరుపేదలకు అన్నదానం...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.

లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యాన స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శనివారం నిరు పేదలకు అన్నదానం నిర్వహించారు. వల్లభనేని సుబ్బారావు, జానకమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వందలాది మంది పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారని లయన్స్ చైర్మన్ కల్యాణపు నవాబు తెలిపారు. నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 8వ వార్డులో వీధి కుక్కల పట్టివేత

ప్రజల భద్రతే లక్ష్యం.. చిన్నారుల రక్షణకు ప్రత్యేక చర్యలు..!




**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
పరిగి మున్సిపాల్ 8వ వార్డులో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ సూచనలతో
8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నీసా అయ్యూబ్ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టించే కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల వీధి కుక్కల దాడులతో చిన్నపిల్లలు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈచర్యలు చేపట్టారు.ముఖ్యంగా చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు భద్రత కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కౌన్సిలర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వడ్డే అంజి, వడ్డే రాజు, కాశీఫ్, ముజమెల్, శంకర్, ఉమర్ వీరమని,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సరైన ధరలో అందరికీ అందుబాటులో కుబాట (ఖబఎ్ఘు)

## టి.మల్లికార్జున రావు సేల్స్ మేనేజర్



అందరికీ అందుబాటులో సరైన ధరలో కుబాట వెహికల్స్ ఉన్నాయని సేల్స్ మేనేజర్ టి.మల్లికార్జున రావు అన్నారు.పరిగి పట్టణంలోని శనివారం బీజాపూర్ నేషనల్ హైవే కొడంగల్ రోడ్డులో కృష్ణవేణి స్కూల్,హెచ్.పి పెట్రోల్ పంప్ సమీపంలో కస్టమర్లకు డెమో నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ...కుబాట (ఎబఎ్ఘు) కంపెనీకి చెందిన మినీ ఎక్స్ లెటర్ వాహనము 1 టన్ను నుండి ఐదు టన్నుల కెపాసిటీ ఉన్నాయని,జె 75 హెచ్.పి మిషన్ నెంబర్ నాలుగవ ఇంజన్ ఫర్ఫెక్ట్ క్యాబ్ గా ఉంటుందని అన్నారు.ప్రతి సంవత్సరం డబుల్ డిజిట్ వాహనాలు చాలా మొత్తంలో అమ్మడం జరుగుతుందని మా కంపెనీ వెహికల్స్ ని కస్టమర్లు నమ్మకంతో కొనడం జరుగుతుందని తెలిపారు. బి.ఎల్.ఎక్స్ 75 ఈ వాహనాలు తీసుకున్న కస్టమర్లు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.యు 30 వెహికల్ గంటకు 2నుండి రెండున్నర లీటర్ల ఇంధనం వాడడం జరుగుతుందని తెలిపారు. బ్రాకెట్ కోడ్ ద్వారా మున్సిపాలిటీ, కొత్త వెంచర్ ప్లాట్లు, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తుందని అన్నారు. కస్టమర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా ఈ o91 77022 22541 నంబరుకు సంప్రదించగలరని కోరారు.మాకు అన్ని విధాల మార్కెట్ లో సహకరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# బేరి కుటుంబ సభ్యులతో పితృదేవతలకు పూజలు చేసిన బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి గచ్చిబౌలి నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీలో బేరి రామచందర్ యాదవ్ నివాసంలో పెత్తర్ల అమావాస్య సందర్భంగా పెద్దలకు పితృదేవతలకు పూజించారు.మన పెద్దలు తాతలు ముత్తాతలు తల్లిదండ్రులు,అత్తమామలు మనవాళ్లు స్వర్గస్తులైన వారికి పూజించుకోవడం మన బాధ్యత మన కర్తవ్యం వారి వల్లనే మనం ఈ లోకానికి వచ్చినాము వారిని గౌరవిస్తూ వారిని పూజిస్తూ ప్రతిరోజు భగవంతుని కంటే ముందు మన మనని కన్నా తల్లిదండ్రులను పూజించాలి వారిని గౌరవించాలి అదే మన ధర్మం మన పూర్వీకులను మనము ఎప్పుడూ మర్చిపోకూడదు అని అన్నారు.సనాతన ధర్మంలో మన అమ్మానాన్నలను మన పూర్వీకులను పూజిస్తూ వారి యొక్క ఆశీర్వాదాలను మనము పొందాలి రాబోయే తరాలకు మన పెద్దలు పాటించిన ఆచారాలను సంప్రదాయాలను కుటుంబాలను అమ్మానాన్న అన్నదమ్ములు తాత ముత్తాతలు మన బంధువులను కుటుంబ సభ్యులను ఐక్యమత్యంతో ఉండాలని ఒకరినొకరు గౌరవించుకోవాలని మన భారతదేశంలో సనాతన ధర్మంలో రామాయణం తండ్రి మాట జవదాటని శ్రీరామచంద్రుడు ధర్మం కోసం యుద్ధం చేసిన శ్రీకృష్ణుడు వారిని ఆదర్శంగా తీసుకొని మన బంధాలను బంధుత్వాలను గౌరవిద్దాం పెత్తర్ల అమావాస్య సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

# ఘనంగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



పరిగి మండలం పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ పుల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.వెంకట్ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదాం శ్రీనివాస్,నావాజ్, గడిసింగాపూర్ గ్రామ సర్పంచ్ అలవేలు నర్సింహులు,ఉప సర్పంచ్ మహిపాల్,మాజీ ఉప సర్పంచ్ ప్రభు,వార్డు సభ్యులు యాదయ్య, శ్రీనివాస్,రామచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, మాసాని శ్రీనివాస్, తదితరులు కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసం లో జన్మదిన వేడుకలను ఘనంగా జరిపించారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు

## తెలంగాణ సప్రదాయ పండుగగా బతుకమ్మ ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్న అక్క చెల్లెలు





మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు ఎంగిలిపూల బతుకమ్మని నిలుపుకొని ప్రతిభావంతులైన బాలికలకు సన్మానం తధానంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మను ఈ తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా పూజిస్తారు తెలంగాణ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గునుగు తంగేడు పువ్వులతో అమ్మవారిని పూజించడం జరుగుతుంది మరియు ఆడవారి ఆత్మగౌరవానికి బతుకమ్మ సాంప్రదాయం ఒక నిదర్శనంగా నిలుస్తుంది రంగురంగుల పువ్వులతో గౌరమ్మను బతుకమ్మ రూపంలో కోలవడం జరుగుతుంది బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాలక సభ్యులు పాల్గొని ఆటపాటలతో అమ్మవారిని గ్రామ చెరువులో నిమర్జనం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## మారేడ్ పల్లి తహసిల్దార్ మహమ్మద్ అసద్ ఉల్లా ఖాన్




తెలంగాణ శాసన మండలి మహబూబ్ నగర్ -రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, మారేడుపల్లి తహసిల్దార్ మహమ్మద్ అసద్ ఉల్లా ఖాన్ విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం- 18 మారేడుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో అందుబాటులో ఉందని దాన్ని తీసుకొని నిర్ణీత గడువులోపు దరఖాస్తులను స మర్పించాలని కోరారు. అదేవిధంగా ఆన్లైన్లో కూడా దరఖాస్తు చే సుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన పట్ట భద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులో తమ పేర్లను ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలని కోరారు.

# రేపు డిండిలో బిజెపి ధర్నా

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10: డిండి :-**





నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రాజెక్టు ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యపై బిజెపి ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు సకాలంలో సాగునీరు అందకపోవడంతో సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టులో 30--40 శాతం పంటలు నష్టపోయిన పరిస్థితి నెలకొందని సమావేశంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు వ ా ద ,ి వ ం ి ం నరసింహారావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలిపారు.రైతులు అప్పులు చేసి,పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకునే ముఖ్యమంత్రి, సొంత గ్రామానికి సమీపాన ఉన్న డిండి ఆయకట్టు రైతుల గోడును ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.సాగునీరు అందించాల్సిన సమయంలో ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పెట్టుబడులు,వారి కుటుంబాల భవిష్యత్తు ఏమి కావాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయకట్టు రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో డిండిలో అక్టోబర్ 12న తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష,ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులు,రైతు సంఘాల ప్రతినిధులు,ప్రజలు అధిక పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటీ.కృష్ణ,డిండి మండల అధ్యక్షుడు సింకారు సైదా,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లగంతుల వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శి కుంభం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడీపీ పార్టీ ఆఫీసులో జరుగనున్న బీసీ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 10;**
నేడు అనగా ఆదివారం( 11.10.2026) సాయంత్రం 5 గంటలకు మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ బోటుమీద ఉన్న టీడీపీ కార్యాలయంలో జరిగే బీసీ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరడమైనది.

# ప్రభుత్వ తీరుకు నిరసనగా వీఆర్ఏలు మోకాళ్లపై నిరసన...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**
గ్రామ రెవిన్యూ సహాయకుల కోర్కెలు నెరవేర్చకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెలో వీఆర్ఏలు మోకాళ్లపై నిలబడి సమ్మె చేశారు. 25రోజులుగా సమ్మె చేస్తున్నా...పట్టించుకోని సర్కార్ మొండి తీరుకు నిరసనగా ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని వీఆర్ఏల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్, ఆ సంఘ నాయకులు చార్లెస్, కిరణ్, ఫైజుల్లా, ఆదర్శ్ హెచ్చరించారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

**జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 10 /ద్వారకాతిరుమల**





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు రూ.2,01,232 విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెం బొమ్మిడి గ్రామానికి చెందిన యాతం అన్నపూర్ణ కుటుంబ సభ్యులు రూ.1,00,116, తూర్పుగోదావరి జిల్లా దూబచర్లకు చెందిన జామి యశ్వంత్ సాయి రామ్ పవన్ కుటుంబ సభ్యులు రూ.1,01,116 ను శనివారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఏఈవో నటరాజురావు , సూపర్నెంట్ జి .సుబ్రహ్మణ్యం దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.

# శరన్నవరాత్రి ఉత్సవ మండపాలను పరిశీలించిన మల్కాజిగిరి సీఐ విజయ్ కుమార్

మల్కాజిగిరి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంతోష్ నగర్ అంబాభవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవ మండపాలను మల్కాజిగిరి సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మంద భవాని అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు మంద భవాని జగన్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది.
ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, రాజమణి ,పావని, మంగ,రాజమణి, వేముల శ్వేత, లాలు, గాయత్రి, మమత, భాయ్, సుధారాణి, స్నేహిత , వేముల అశ్వీత తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## 32 ద్విచక్ర వాహనాలు సీజ్.. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు





జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి
(అక్కయ్య బుట్టి) ,అక్టోబర్ 10

మాచర్ల: రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 29, 30వ వార్డుల్లో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాచర్ల అర్బన్ సీఐ మహమ్మద్ నజీర్ బేగ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో సరైన వాహన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.

గత ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడినట్లు గుర్తించిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే బైండోవర్ చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ నాయకుల అండ ఉందనే భావనతో చట్టాన్ని ఉల్లంఘించవద్దని, చిన్నపాటి ఘర్షణలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలు, 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ కు అండగా నిలుస్తున్న అమిలినేని.

## -అమిలినేనికి ఎపిటిఎప్ నాయకులు సన్మానం.




కుందుర్పి అక్టోబర్ 10,జనసముద్రం న్యూస్. :

విద్యార్థుల భవిష్యత్తుకు కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అండగా నిలిచినరని ఎపిటిఎప్ నాయకులు ఎం,ఈరప్ప పేర్కొన్నారు.. అమిలినేనికి ఎపిటిఎప్ నాయకులు పూలమాలలు వేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే , అమిలినేని, సురేంద్ర బాబు వారిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలియజేస్తున్న కుందుర్పి ఎపిటిఎప్ నాయకులు .. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువుకు ప్రయాణ భారం అడ్డంకి కారాదు అనే సదుద్దేశంతో విద్యాచక్రం పథకం ద్వారా ఎమ్మెల్యే వారు 600 విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం చాలా మంచి గొప్ప కార్యక్రమం అని ప్రశ్నంచారు. ఎపిటిఎప సీనియర్ నాయకులు, యంఈరప్ప, రామప్ప తెలిపారు. పిఆరసి కమీషనర్ ను నియమించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. . వీలైనంత తొందరగా 30% ఐఆర్ ను ప్రకటించాలని ఎమ్మెల్యే , అమిలినేని, సురేంద్రబాబు వారికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎప్ మండల అధ్యక్షులు ,జె,నింగప్ప, ప్రధాన కార్యదర్శి, మైలారప్ప, జిల్లా కౌన్సిలర్లు ,టి, వరలక్ష్మి, ఎం,ఎస్, మారుతేష్ లు పాల్గొన్నారు..

# మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్‌లో నెహ్రూ నగర్ లయన్స్ విజయం






జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి
,(అక్కయ్య బుట్టి) ,అక్టోబర్ 10

మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ గ్రౌండ్‌లో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం 20వ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల, నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల జట్లు తలపడ్డాయి.

మ్యాచ్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ సీనియర్ యువ నాయకుడు కంభంపాటి అనిల్ కుమార్ టాస్ వేసి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్టు 19.1 ఓవర్లలో 131 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెహ్రూ నగర్ లయన్స్ మాచర్ల జట్టు 19.5 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసి రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో నెహ్రూ నగర్ లయన్స్ మాచర్లకు చెందిన శివప్రసాద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. 61 పరుగులు చేసిన కుమార్‌ను ఉత్తమ బ్యాటర్‌గా ప్రకటించి ప్రత్యేక బహుమతి అందించారు. రిటైర్డ్ డిప్యూటీ డీఈవో గాదె రామకృష్ణారావు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# మొగల్తూరు మండలంలో దంచికొట్టిన వాన!

## ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం.. జనజీవనంపై ప్రభావం!



మొగల్తూరు అక్టోబర్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

మొగల్తూరు మండలంలో వర్షం దంచికొట్టింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో మండలంలోని ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయ సమీపంలో పాటు పలు ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. వర్షపు జల్లులతో వాతావరణం చల్లబడగా, భారీ వర్షం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులపై వర్షపు నీరు.. వాహనదారులకు అవస్థలు!

వర్షపు నీరు రహదారులపై చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదలపై ఆందోళన వ్యక్తమవుతోంది. మురుగునీటి కాలువల్లో నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచన వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్మాస్ పల్లి హనుమాన్ ఆలయంలో ఘనంగా అభిషేకం

కడ్తాల్ న్యూస్ (అక్టోబర్ 10)జనసముద్రం



కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రెండో శనివారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ నేనావత్ శ్రీను స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం స్థానిక భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు రావుల రాజుగౌడ్,కంద పెద్ద నర్సింహ్మ, సిందం శ్రీనివాస్, కావలి భరత్ యాదవ్, శ్రీకాంత్ గుప్తా, ఉప్పరి శ్రీను దంపతులు మరియు ఇతర భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# మధ్య వర్తిత్వం పై అవగాహన కార్యక్రమం.

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి
(అక్కయ్య బుట్టి) ,అక్టోబర్ 10




దేశం కోసం మధ్యవర్తిత్వ అనే ప్రోగ్రామ్ ని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మాచర్ల రూరల్ మండలం అలాగే వెల్దుర్తి మండలాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సీనియర్ న్యాయవాది, మీడియేటర్, యండపల్లి కృష్ణమూర్తి తెలిపారు. శనివారం విజయపూర్ సౌత్ పరిధిలోని తాళ్లపల్లి, చింతల తండా , కొప్పునూరు, తదితర గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎవరికైనా పెద్దమనిషి ద్వారా పంచాయత్ చేసుకొని పరిష్కారాలు చేసుకున్నట్లయితే ఎటువంటి ఇబ్బందులు ఉండమని వాటి ద్వారా సమస్య కూడా వెంటనే పరిష్కారం పోతుందని అన్నారు. వెనకటి రోజుల్లో మనకు రచ్చబండ, పెద్దవాళ్లు రచ్చబండ మీద కూర్చొని పరిష్కారం చేసేవాళ్ళు ఆ సమస్యలు తీరిపోయేది అలాగే పెద్దలు చెప్పిన మాట వినేవాళ్ళు ఆ రకంగానే ఇప్పుడు అది కూడా మధ్యవర్తి అని చెప్పేది ప్రత్యేకంగా సుప్రీంకోర్టు వారు అవగాహన కల్పించడం కోసం ట్రైనింగ్ ఇప్పించి న్యాయవాదుల్ని ఇటువంటి సమస్యలు ఏర్పాటు చేయమని చెప్పారు దాని ప్రకారం ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నా అన్నారు. సదస్సులో అంటే అంతర్జాతీయం వివాదాలు మరియు రాష్ట్రాల మధ్య జరిగే వివాదాలు కూడా మధ్య వర్తత్వం ద్వారా రాజి చేసుకున్నట్లయితే ఆర్థికంగా గాను కాలం కూడా కలిసి వస్తుందని అన్నారు. అయితే దానికి కలిగే లాభాలు ప్రతి వానీ కి తెలుస్తుంది అలాగే అంతర్జాతీయ సమస్యలు కానీ లేదా అంతర్ రాష్ట్ర సమస్యలు గానీ లేదా ఆర్థిక పరిస్థితుల గురించి గానీ సరిహద్దుల గురించి, సమస్యలను కూడా సమస్యలను కూడా పరిష్కరించవచ్చు నన్నారు. మధ్యవర్తితోనే చేసుకుంటే ఎటువంటి వివాదాలు రాకుండా చేసుకుని ఇరువురి కి అన్ని విధాలుగా లాభం చేకూర్తుంది తెలిపారు. ఎటువంటి గొడవలు లేకుండా ఉంటాయని దాని ద్వారా మంచి సత్ఫలితాలు పొందవచ్చు ప్రతి ఒక్కరికి కూడా శాంతియుతంగా జీవించే విధానం జరుగుతున్న ఉద్దేశంతోటి ఈ మధ్య వర్తిత్వాన్ని మేము ప్రతి ఊర్లో ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ప్రతి వ్యక్తికి మేము ఇచ్చే బాధ్యత ద్వారా జరిగే ఈ చిన్న ఫలితాలు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ ఓరుగంటి చెన్నకేశవరావు , న్యాయవాది రామావత్ చందన సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మాచర్ల మున్సిపల్ చైర్మన్ పదవి కల్పించాలి





- 40 ఏళ్లుగా దక్కని అవకాశం..
- ప్రధాన రాజకీయ పార్టీలు స్పందించాలి:
- రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దింపుతాం..
- మాదిగల రాజకీయ చైతన్య వేదిక అల్టిమేటం..

జన సముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 10

మాచర్ల: మాచర్ల మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి సుమారు 40 ఏళ్లుగా ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకపోవడం బాధాకరమని మాదిగల రాజకీయ చైతన్య వేదిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కులో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాదిగ రాజకీయ మేధావులు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలు వివిధ సామాజిక వర్గాలకు చైర్మన్ పదవికి అవకాశాలు కల్పించినట్లే, మాదిగ సామాజిక వర్గానికి కూడా చైర్మన్ పదవి కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం కాకుండా, మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించాలని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా మాదిగలకు చైర్మన్ పదవి ఇచ్చేవిధంగా రాజకీయ పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

మాదిగలకు అవకాశం కల్పించని పక్షంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడంతో పాటు, అవసరమైతే మాదిగల రాజకీయ చైతన్య వేదిక బలపరచిన స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటామని హెచ్చరించారు. సామాజిక న్యాయం, సమాన రాజకీయ అవకాశాల దిశగా అన్ని పార్టీల నాయకులు సానుకూలంగా స్పందించాలని మాదిగ రాజకీయ చైతన్య వేదిక ప్రతినిధులు కోరారు. మాదిగలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప ఉన్నత రాజకీయ పదవులు కల్పించడం లేదన్నారు. మాచర్లలో మాదిగలకు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ మున్సిపల్ చైర్మన్ వంటి కీలక పదవులు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలతో ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అయితే రాజకీయ పదవులు ఉన్నత స్థానాలు కల్పించే విషయంలో మాత్రం తమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాచర్లలో మాదిగ సామాజిక వర్గాన్ని చిన్నచూపు చూస్తున్నారని చైర్మన్ పదవిని శాసించే ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే తమను గుర్తు చేసుకోవడం కాకుండా రాజకీయంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు చొరవ చూపాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, సమానత్వ స్ఫూర్తికి అనుగుణంగా అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు.

మాదిగ సామాజిక వర్గం కూడా అభివృద్ధి చెందాలని ఉన్నత పదవులను అధిరోహించే అవకాశం పొందాలని ఆకాంక్షించారు. రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకొని మాదిగ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు,గౌరవం, ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు మాచర్ల రూబెన్ మాదిగ, మాచర్ల పట్టణ అధ్యక్షులు బొల్లెద్దుల మరి బాబు మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన యేసోబు, ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు పోలేపల్లి అబ్రహం లింకన్, టిడిపి నాయకులు మాచర్ల వాసు పేరువాల పుల్లారావు, కంభంపాటి దానంబాబు, బిజెపి ఆలేటి సామ్యేల్,వైసీపీ నాయకులు వేల్పుల గురవయ్య,అల్లి జీవన్, కందుకూరి మధు,కోట రాజేష్,యలకపాటి రమేష్ బాబు, మాచర్ల హరీష్, మాచర్ల పవన్, బొల్లెద్దుల శివ, బొల్లెద్దుల సంసోను,ఆలేటి యలమంద, బాబురావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చేయిచేయి కలిపి వర్ధిల్లాలి మాదిగల ఐక్యత, మాదిగలకు చైర్మన్ పదవి కల్పించాలి అంటూ నినాదాలు ఇస్తూ సంఘీభావం తెలిపారు.

# కార్పొరేట్ సెలూన్లను అరికట్టాలని ఎమ్మెల్యేకు నాయీబ్రాహ్మణులు వినతి

భీమవరం అక్టోబర్ 10
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి




నాయీబ్రాహ్మణుల కులవృత్తిని పరిరక్షించాలని, కార్పొరేట్ సెలూన్లకు సంబంధించిన సమస్యలపై చర్యలు తీసుకోవాలని భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేపాడ పెద్దిరాజు, కోడూరి రామకృష్ణ కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘసభ్యులుఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలో నాయీబ్రాహ్మణులు తరతరాలుగా తమ కులవృత్తినే ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులు సెలూన్లు నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుండి నాయీబ్రాహ్మణ కులానికి చెందని వ్యక్తులను పనివారిగా తీసుకువచ్చి ఈ వృత్తిలోకి ప్రవేశించడంతో తరతరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న నాయీబ్రాహ్మణ కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు. నాయీబ్రాహ్మణుల సంప్రదాయ వృత్తిని పరిరక్షించేందుకు నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ సెలూన్లకు అనుమతులు ఇచ్చే విషయంలో నాయీబ్రాహ్మణుల జీవనోపాధి, వృత్తి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి మా విజ్ఞప్తిని తీసుకువెళ్లి అసెంబ్లీలో మా సమస్యలపై మాట్లాడి తగిన చర్యలకు సహకరించాలని వారు కోరారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ సారిక కనకదుర్గారావు, జాయింట్ సెక్రటరీ నడికూరి మనోహర్, గౌరవాధ్యక్షులు మల్లువలస పెద్దిరాజు, పొట్నూరి శ్యామ్, సాంబ్రాణి సాయి, తుందుర్రు ఏసు, బల్లంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంచపు హేమంత్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10

రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరుడు రామాపురం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన కుంచపు హేమంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో భారీ కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మండ్ల రామాంజనేయులు, రమ్య రాయల్,అంపబత్తిన రమేష్, చింతకుంటపల్లి బాబు, ధర్మారెడ్డి, వేణు, రాజు, మల్లి, శీను తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొని,హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,అక్టోబర్ ,11,2026

## అన్మాస్ పల్లి లో ఆధ్యాత్మిక శోభ..

## సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించిన సర్పంచ్ దంపతులు



**కడ్తాల్ న్యూస్( అక్టోబర్ 10)జనసముద్రం**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అనుమాస్పల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి, గ్రామ ప్రజలు, భక్తుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించారు. పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో కళకళలాడింది.

వ్రతం అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ దంపతులు నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన జనసేన మురళి

### అరకు నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు



**అనంతగిరి, అక్టోబర్ 10 (జనసముద్రం న్యూస్):**

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనపై నమ్మకంతో అరకు నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2014 నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారులు, భూమి హక్కులు వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయమే లక్ష్యంగా అరకు నియోజకవర్గంలోనిప్రతి మండలం, పంచాయతీలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.

జనసైనికులు, వీర మహిళలు, కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

పదవుల కంటే బాధ్యతలే ముఖ్యం.. ప్రజాసేవే ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ, పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చిట్టం మురళి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్, విజేతలను అభినందించినఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



**నెల్లూరు, అక్టోబర్ 10, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.**

శనివారం 9వ డివిజన్ నవాబు పేటలో జరిగిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్, విజేతలను,నెల్లూరు వైసిపి సిటీ ఆఫీసులో , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు బిలాల్ తో,కలిసి విన్నర్లు, రన్నర్లకు, బహుమతులను అందజేశారు.

విన్నర్స్ కు మొదటి బహుమతి గా 20,000 వేల రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతిగా 10,000 నగదు బహుమతిని చంద్రశేఖర్ రెడ్డి గారు అందజేశారు.

యువత క్రీడా స్ఫూర్తితో,మెలుగుతూ క్రీడల్లో రాణించడం,ఎంతో సంతోషకరమని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

రాబోయే రోజుల్లో యువత మరిన్ని టోర్నమెంట్ లలో పాల్గొని.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

## నాంపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రమేష్ నియామకం

- **పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా: రమేష్**
- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారు గారికి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు**



**జన సముద్రం న్యూస్।నల్లగొండ।నాంపల్లి।అక్టోబర్ 10**

నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రమేష్ నియమితులయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారు గారి ఆశీస్సులతో పాటు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల నాయకుల సహకారంతో తనకు ఈ బాధ్యత లభించిందని రమేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని వడ్లకొండ రమేష్ పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు.నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

ప్రజా సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులోనూ పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వడ్లకొండ రమేష్ తెలిపారు.

## పల్లె పండుగ 3.0తో గ్రామాల అభివృద్ధికి కొత్త బాటలు

## సీసీ రోడ్లు, శ్మశానవాటికల అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**నరసాపురం అక్టోబర్ 10 జనసముద్రం ప్రతినిధి**

‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమంలో భాగంగా నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని లిఖితపూడి, పెదపలవపాలెం, పాతపాడు, జగన్నాథపురం గ్రామాల్లో వి బి జి రామ్ జి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, శ్మశానవాటికల అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, శ్మశానవాటికల్లో అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ, పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ కి పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే రాజీనామా చేయాలి.

### శాంతియుతంగా నిరసన చేస్తున్న సిపిఐ, సి.జె.పి విద్యార్థి సంఘ నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య. సిపిఐ సీనియర్ నాయకులు సి .వి.ఆర్ కుమార్.




**నెల్లూరు, అక్టోబర్ 10, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఓటు చోరీ కి పాల్పడిన భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు సి .వి.ఆర్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని డిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఓటు చోరీ కి పాల్పడిన భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను రాజీనామా చేయాలని సి.జె.పి అధ్వర్యంలో వామ పక్ష పార్టీ లు , విద్యార్థి సంఘాలు , విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేస్తున్న వారి నీ అరెస్ట్ చేయడం ఎంతవరకు సబబు అన్నారు. తప్పు చేసిన జ్ఞానేశ్ కుమార్ కు అందలం... ప్రశ్నించే గొంతుకు ల పై అణచివేత ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే పోలీసులు సీపీఐ , వామపక్ష నాయకులు , విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకొని వాళ్లను నిర్బంధించడం ఎంత వరకు సబబు అన్నారు. ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసే వరకు పోరాటం సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ధోరణి కి ప్రజలు అందరూ ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్, ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా నాయకులు సి.వి.ఎల్, మస్తాన్, మహీర్ , ఏడు కొండలు , శివ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..!

- **పశ్చిమగోదావరి జిల్లాలో ఎన్నికల సందడి**
- **ఎన్నికలకు సమాయత్తమవుతున్న కూటమి నాయకులు**




**భీమవరం అక్టోబర్ 10**

**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుండగా, వివిధ పార్టీల నాయకులు ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

గ్రామాలు, పట్టణాల్లో రాజకీయ చర్చలు

స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, పట్టణ స్థానిక సంస్థల్లో రాజకీయ సందడి పెరగనుంది. స్థానికంగా ప్రజాబలం ఉన్న నాయకులు, ఆశావహులు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో కార్యకర్తలతో సంప్రదింపులు, స్థానిక సమస్యలపై చర్చలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఎన్నికల వ్యూహాలపై కూటమి నాయకుల దృష్టి పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసేందుకు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణాలు, కార్యకర్తల సమన్వయం వంటి అంశాలుఎన్నికలసమయంలోకీలకంగామారనున్నాయి. అయితే ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్, పోలింగ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత రానుంది. అప్పటివరకు రాజకీయ పార్టీల సన్నద్ధత, ఆశావహుల కదలికలపై జిల్లాలో ఆసక్తి కొనసాగనుంది.

## వాకాడ మండలం ఉప్పుటేరు భూములపై అధికారుల కొరడా..!

- **856 సర్వే నంబరులో 26 ఎకరాలు అటవీ భూమిగా గుర్తింపు**
- **హెచ్చరిక బోర్డుల ఏర్పాటు.ఆక్రమణదారులకు నోటీసులు జారీ**
- **భూమిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తాం: రేంజర్ త్రినాథ్ రెడ్డి**

**నెల్లూరు, అక్టోబర్ 10, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

( సోషల్ మీడియా లో )ఉప్పుటేరు భూములపై ఆక్రమణ ఆరోపణల నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు వాకాడు మండలం .నిడిగుర్తి పంచాయతీ పరిధిలోని వల్లమేడు గ్రామ సమీపంలో భూములను జేసీబీ,హిటాచీ యంత్రాలతో చదును చేస్తున్నారంటూ సోషల్ మీడియా లో , వరుస కథనాలకు స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.856 సర్వే నంబరులో 26 ఎకరాల భూమి అటవీ శాఖ పరిధిలో ఉన్నట్లు గుర్తించి,ఆ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి నోటీసులు కూడా జారీ చేశారు. సోషల్ మీడియాలో కథనంతో కదిలిన యంత్రాంగంవాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ పరిధిలోని వల్లమేడు సమీపంలో సుమారు 35 ఎకరాల భూమిని నెలరోజులుగా యంత్రాలతో చదును చేస్తున్నారంటూ గతంలో గ్రామస్థులు ఆరోపించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ,అటవీ శాఖల నిర్లక్ష్యంపై ప్రశ్నలు లేవనెత్తుతూ సోషల్ మీడియా లో వరుస కథనాలను ప్రచురించింది దీంతో స్పందించిన అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి భూముల హద్దులు,స్వరూపంపై పరిశీలన చేపట్టారు.ఈ సర్వేలో 26 ఎకరాలు అటవీ భూమిగా గుర్తించడంతో అటవీ శాఖ అధికారులు తదుపరి చర్యలకు దిగారు.ఆక్రమణదారులకు హెచ్చరిక బోర్డులు నోటీసులు అటవీ శాఖ డీఎఫ్ఓ శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు రేంజర్ త్రినాథ్ రెడ్డి అటవీ గార్డు ఆధ్వర్యంలో అటవీ భూమిలో బోర్డులు ఏర్పాటు చేశారు.సంబంధిత భూములపై హక్కులు లేదా ఆక్రమణలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ అటవీ భూములను అనధికారికంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవనే సంకేతాలను అధికారులు ఇచ్చారు.భూమిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వివరణ కోరగా రేంజర్ త్రినాథ్ రెడ్డి స్పందించారు.856 సర్వే నంబరులో 26 ఎకరాల భూమి అటవీ శాఖకు చెందినదిగా గుర్తించమని ఆ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు,ఆక్రమణదారులకు నోటీసులు జారీ చెయ్యడం జరిగిందని సంబంధిత వ్యక్తులు అధికారుల ఎదుట హాజరై తమ వివరణ,భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని అటవీ భూమిని ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని,బాధ్యులపై కేసులు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బోర్డులతో ఆగకుండా ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాకానీ ఉప్పుటేరు భూముల వ్యవహారంలో అధికారులు చేపట్టిన చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.అయితే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం,నోటీసులు జారీ చేయడంతోనే పరిమితం కాకుండా,భూములపై పూర్తి స్థాయి విచారణ జరిపి హద్దులను నిర్ధారించాలని అటవీ భూమిలో అనుమతులు లేకుండా చదును పనులు చేపట్టినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,ఆక్రమణలను తొలగించి భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా కథనాలతో కదిలిన అధికార యంత్రాంగం తదుపరి ఎలాంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాలి.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**దొనకొండ అక్టోబర్ 10 జన సముద్రం :**

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులకు దసరా సందర్భంగా శనివారం కళాశాల పిడి వెంకటేశ్వర రెడ్డి క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు రెండు జట్లుగా ఏర్పడి క్రికెట్ మ్యాచ్ ఆడారు. సంగీత్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 72 రన్స్ చేశారు, తదుపరి బరిలో దిగిన అఖిల్ జట్టు 9 ఓవర్లకు 48 రన్స్ కి ఆల్ అవుట్ అయ్యారు. సంగీత్ జట్టు విన్నర్స్ గా అఖిల్ జట్టు రన్నర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు తెలిపారు. గెలుపొందిన జట్టునుఅభినందించివిజేతలకు ట్రోఫీ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల సిబ్బంది. పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువజన నాయకులు సయ్యద్ ముజీర్ రోజ్దార్, సయ్యద్ అలీ బాషా



**నెల్లూరు, అక్టోబర్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

శనివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో, జిల్లా అధ్యక్షులు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి మరియు నగర ఆధ్యక్ష్యులు ఇరఫాన్ సహకారంతోప్రజా నాయకులు సయ్యద్ ముజీర్ రోజ్దార్ మరియు సయ్యద్ అలీ బాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు.
కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజాసేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు.
ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల హక్కుల పరిరక్షణ, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని వారు తెలిపారు.
నెల్లూరు నగర కార్పేషన్ లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సయ్యద్ ముజీర్ రోజ్దార్, సయ్యద్ అలీ బాషా పేర్కొన్నారు.
ఈ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని, రానున్న రోజుల్లో ప్రజాసేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాచర్ల నుండి మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ కు ఆర్టీసీ బస్సు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 10;**

ఏపీఎస్ ఆర్టీసీ వారు మాచర్ల బస్టాండ్ నుండి మంగళగిరి లోని ఎయిమ్స్ హాస్పిటల్ కు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. ఈ బస్ ప్రతిరోజు ఉదయం 4.15ని. లకి మాచర్ల బస్టాండ్ నుండి బయలుదేరి మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ కు 12.45కి చేరుకుంటుంది. అలాగే మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ నుంచి ప్రతి రోజు ఉదయం 8.30ని.లకి బయలుదేరి సాయంత్రం 5.05ని.లకి చేరుకుంటుంది. కావున ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ వారు సూచిస్తున్నారు.




# కిమ్స్ చక్ర హాస్పిటల్ వైద్య సేవలు అభినందనీయం



**జన సముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 10;**

కిమ్స్ చక్ర హాస్పిటల్ వైద్య సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేడం వెంకట పుల్లారావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్కీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు.
ఈ శిబిరంలో బిపి, షుగర్, మెమోగ్రామ్, చెస్ట్ ఎక్సరే, పురుషులకు పోస్టేట్ క్యాన్సర్ రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటూ పలు సూచనలు, సలహాలు వైద్యులు అవగాహన కల్పించారు. ఈ ఏడాది కాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో చేపట్టిన సేవలను డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వివరించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు యశ్వంత్ పామిడి, అవినాష్, సుమన్ ఉడత, ప్రశాంత్ కుమార్ రెడ్డి, పి ఆర్ ఓ పాతూరి ఆదిరెడ్డి, క్లబ్ సభ్యులు బచ్చు వెంకట సుబ్బారావు, పంతంగి అనిల్ కుమార్, కోమర నాగేశ్వరరావు, విశ్వనాధుని శివ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత సమాజానికి కృషి చేయాలి

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 10**

బాల్యవివాహ రహిత సమాజ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.
ఏలూరు అమీనాపేట ఎస్సీ హాస్టల్-1లో శనివారం బాల్యవివాహ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, బాల్యంలోనే పెళ్లి చేయడం వల్ల చదువు, ఆరోగ్యం దెబ్బతింటాయని అన్నారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.రాధాదేవి మాట్లాడుతూ.. ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అనంతరం విద్యార్థినులు, తల్లిదండ్రులతో బాల్యవివాహ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.




# దేవి శరన్నవరాత్రులకు ముస్తాబైన శ్రీఆనంద ఆశ్రమం



**దొనకొండ అక్టోబర్ 10 జనసముద్రం :**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీఆనంద ఆశ్రమంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ అర్చకులు శ్రీ మణి బాబు శర్మ తెలియజేశారు
శ్రీ పరాభవనామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి అనగా తే-11-10-2026- ఆదివారం నుండి
తే,20-10-2026- మంగళవారం వరకు భక్తజన ద్రవ్య సహాయంబున ప్రతి సంవత్సరం లాగే శ్రీ గోవిందమాంబ శ్రీ ఈశ్వరీ మహాదేవి అమ్మవార్లు రోజుకు ఒక అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మహన్యాస పూర్వక గణపతి పూజ మండపారాధన పుణ్య వచనము కలసపూజ అమ్మవారికి విశేష అభిషేకములు ప్రత్యేక అలంకరణలు అమ్మవారి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమ పూజలు మహా నైవేద్యములు సామూహిక మంగళహారతులు ప్రసాద వినియోగం ఘనంగా నిర్వహించును కనుక భక్తులెల్లరు విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీకరించి అమ్మవారి దివ్య అనుగ్రహానికి పాత్రులు కాగలరని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

# ఈనెల 11వ తేదీ నుంచి శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి ఆలయంలో దేవీ నవరాత్రులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, దుర్గి, అక్టోబర్ 10;**

మాచర్ల నియోజకవర్గం దుర్గిలో కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవాలయంలో ఈనెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. అమ్మవారు 11వ తేదీ సోమవారం బాల త్రిపుర సుందరి దేవిగా, 12వ తేదీ సోమవారం గాయత్రీ దేవిగా, 13వ తేదీ మంగళవారం అన్నపూర్ణా దేవిగా, 14వ తేదీ బుధవారం కాత్యాయని దేవిగా, 15వ తేదీ గురువారం లలితాదేవిగా, 16వ తేదీ శుక్రవారం సరస్వతీ దేవిగా, 17వ తేదీ శనివారం మహాలక్ష్మీ దేవిగా, 18వ తేదీ ఆదివారం దుర్గాదేవి గా, 19వ తేదీ సోమవారం మహిషాసురమర్దిని గా, చివరి రోజైన 20వ తేదీ మంగళవారం రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నది. కావున భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందగలరు.




# ఏలూరులో ఘనంగా దళిత ప్రజా సమితి నాలుగో వార్షికోత్సవ వేడుకలు

## నూతన కమిటీల నియామకం.. వివిధ జిల్లాల నాయకులకు బాధ్యతలు







**జనసముద్రం న్యూస్,ఏలూరు,అక్టోబరు 10**

దళిత ప్రజా సమితి నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఏలూరులో దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాపుదాసి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.
అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన దళిత ఉద్యమ నాయకులు, ఏలూరు జిల్లా కాపు సంఘం నాయకులు కాపుదాసి రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సమితి బలోపేతం, దళితుల హక్కుల సాధన, సంఘటిత ఉద్యమాల ఆవశ్యకతపై నాయకులు చర్చించారు.
నూతన కమిటీల నియామకం
వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా దళిత ప్రజా సమితికి నూతన కమిటీలను నియమించారు. వివిధ హోదాల్లో నాయకులకు బాధ్యతలు అప్పగించారు.

- రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఇరుసుమల్ల దుర్గ
- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బత్తిన తాతాజీ
- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్‌గా మద్ద ప్రేమ్ కుమార్
- ఏలూరు జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడిగా కాకర్ల రతన్ కుమార్
- కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా మడికి శివ
- కాకినాడ జిల్లా కార్యదర్శిగా జెట్టి వెంకటరమణ (నాని)
- కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడిగా గునపర్తి రాఘవ

ను నూతనంగా నియమించారు.
నూతనంగా నియమితులైన నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, దళిత ప్రజా సమితి అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సమితి ఉపాధ్యక్షులు గుడిపూడి రమేష్ కుమార్ ,దళిత ప్రజా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునపర్తి అపురూప్,ఏలూరు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు బత్తుల అశోక్,ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బోడ గంగాధర్ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ మద్ద ప్రేమ్ కుమార్,జాన్ విక్టర్, మాల సేన అధ్యక్షులు ఏరికిపాటి విజయ్ ,బహుజన సేన అధ్యక్షులు మత్తె బాబీ పలువురు దళిత ఉద్యమ నాయకులు,కాపు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి శేషు,సేవకులు గెరా అబ్రహం,మద్దా స్వరూప్ రాజ్ ,కాకర్ల రతన్ కుమార్,కాకర్ల వివేక్, కాగిత డేవిడ్ రత్నం, తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# క్రీడాభివృద్ధికి మండవ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి (అక్కయ్య బుట్టి) ,అక్టోబర్ 10**

మాచర్ల: పల్నాడు ప్రాంతంలో మెరికల్లాంటి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేలా మండవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండవ రవి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సీ కమిషన్ రాష్ట్ర సభ్యులు మేకల భిక్షం (దాసు) అన్నారు.
శనివారం మాచర్లలోని ఎస్‌కేబీఆర్ గ్రౌండ్‌లో జరుగుతున్న మండవ మాచర్ల ప్రీమియం లీగ్ (ఎంపిఎల్) క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండవ రవి మాచర్లలో ఎంతో కాలంగా పేదలకు అవసరమైన సేవలు, ఆర్థిక భరోసా అందిస్తున్నారని పేర్కొన్నారు. పల్నాడులో ఎందరో ప్రతిభావంతమైన క్రీడాకారులు ఉన్నారని, సరైన ప్రోత్సాహం లేక వారు క్రీడలకు దూరం అవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మాచర్లలో ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి




మండవ మాచర్ల ప్రీమియం లీగ్ పోటీలను ఏర్పాటు చేయడం, ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి నాంది పలుకుతుందని వ్యాఖ్యానించారు.
యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ, తమకు నచ్చిన క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని కోరారు. ద్వారా తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు. గెలుపు, ఓటమిని సమాన స్థాయిలో స్వీకరించి, క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు.
పల్నాడులో బ్రహ్మనాయుడు, కన్నమదాసు నడిపిన నెల అని పేర్కొంటూ, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రాంతీయ సమైక్యతతో ముందుకు వెళ్లాలని కోరారు. మండవ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ట్రస్ట్ ప్రజాసేవలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.
క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను, పత్రికా ప్రతినిధులను, నిర్వాహక సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.
పోటీల్లోప్రతిభచూపిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మండవ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ రవి, టీడీపీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఎం. నారయ్య, అన్వర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను అవమానించడం బాధాకరం

**జనసముద్రం న్యూస్ పామర్రు నియోజవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలపై ఎంపీడీవోకు వినతిపత్రం అధికారుల స్పందనపై గ్రామస్తుల ఆవేదన పామర్రు నియోజవర్గం, పెదపారుపూడి మండలం, చినపారపూడి గ్రామంలో, డ్రైనేజీ, నీటి పైపుల సమస్య, వీధి దీపాల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ
పెదపారుపూడి ఎంపీడీవో అధికారి పి .మల్లీశ్వరి కి ఎస్సీ కాలనీ యువత వినతిపత్రం అందజేశారు. అయితే ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారిని ఉద్దేశించి " పనికిమాలిన వారంతా కలసి పనికిమాలిన సమస్యలు తీసుకుని వస్తున్నారు "



అంటూ మరియు పంచాయతీ లో నిధులు లేవు మీరు తీసుకుని వస్తారా , వచ్చిన సమస్యలు పరిష్కారం చేస్తారా
అంటూ అవహేళనగా మాట్లాడుతున్నారు. అని గ్రామ యువత పేర్కొన్నారు.
ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, అలాంటి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజలను అవమానించే విధంగా మాట్లాడటం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్, వీధి దీపాల వంటి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిగణించి అధికారులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ పెదపారుపూడి మండల అధ్యక్షులు చిలక రమేష్, చోరగుడి విజయ్ రాజ్, కృష్ణ జిల్లా మాలమహానాడు యూత్ అధ్యక్షుడు స్టీవెన్ సన్ గోదా వంపుగాని అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోయినా.. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా చర్యలు తప్పవు!



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

గుడివాడలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు..
నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు
గుడివాడ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నవారిని, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నవారిని గుర్తించి చలానాలు విధించారు.
ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు, వాహనం నడిపే ప్రతి ఒక్కరూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు.
మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై, మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఎస్ఐ నాగరాజు సూచించారు.
ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోండి!

# ప్రజలందరికీ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల శుభాకాంక్షలు:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి...**
**- 11వ తేదీ ఆదివారం నుంచి ఆలయాల్లో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం...**
**- రాజేంద్రనగర్ స్వగృహంలో దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీలతో ఎమ్మెల్యే రాము సమావేశం...**
**- నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చ...**
**- గుడివాడ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను పెంపొందించేలా నవరాత్రి ఉత్సవాలు సమన్వయంతో నిర్వహించాలి.**




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**
శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ప్రజలందరికీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలియజేశారు.
అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో నవరాత్రి వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ నెల 11వ తేదీ ఆదివారం నుంచి వివిధ ఆలయాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే రాము దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ ఆలయాల కమిటీల చైర్మన్లు, సభ్యులతో సమావేశమయ్యారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయాల్లో చేపట్టనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించారు.
ఈ సందర్భంగా పలు ఆలయాల నవరాత్రి ఉత్సవాల బుక్లెట్లను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు.
నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకల వివరాలను ఆలయ కమిటీల ప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, గుడివాడకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంపొందించేలాశరన్నవరాత్రిమహోత్సవాలను సమన్వయంతోనిర్వహించాలని సూచించారు. ఆలయాల వద్ద పారిశుధ్యం, తాగునీరు, క్యూలైన్లు, భక్తుల రాకపోకలకు అనువైనఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలే కాకుండా మన సంప్రదాయాలు, సంస్కృతి, భక్తిభావాన్ని ప్రతిబింబించే పవిత్ర సందర్భాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఆలయ కమిటీలు, దేవాదాయశాఖఅధికారులుపరస్పరసమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.
ప్రజల భాగస్వామ్యంతో, భక్తిశ్రద్ధల నడుమ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా జరగాలని, అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ శుభం కలగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, దేవాదాయ శాఖ ఈవో కందుల గోపాలరావు, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం చైర్మన్ లోయ బోసు, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థాన చైర్మన్ అంగడాల సతీష్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ లింగం చిట్టిబాబు, వేద పండితులు లంక విజయ్ సాయి చందు, లంకా జితేంద్ర, ఆయా ఆలయాల కమిటీల సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు,

# బిజెపి జేబు సంస్థగా వ్యవహరిస్తున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్ నుపదవి నుండితొలగించాలి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 10:**
ఎన్నికల సంఘం స్వతంత్రతను విశ్వసనీయతను దెబ్బతీసిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే విధుల నుండి తొలగించాలి కేంద్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య సురేష్ బాబులు డిమాండ్ చేశారు.
శనివారం ఉదయం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చిత్రపటాన్ని ఒంటిమిట్ట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొనేటి నర్సయ్య సురేష్ బాబులు మాట్లాడుతూ
బిజెపి హయాంలో దేశ ఎన్నికల కమిషన్ బిజెపి జెబు సమస్త గా మారిందని బిజెపి అనుకూల నిర్ణయాలు చేస్తు బిజెపికి ఉపసంఘంగా మారిందని వారు విమర్శించారు.
భారత ఎన్నికల సంఘంలోని త్రిసభ్య కమిటీలో



ఇద్దరు మెజార్టీ సభ్యుల నిర్ణయం కాదని జ్ఞానేశ్ కుమార్ ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని వారు విమర్శించారు. ఫారం 6 నందు రాజ్యాంగ విరుద్ధ నిబంధనలు పొందుపరచారని వారు పేర్కొన్నారు. 2023 ఎన్నికల కమిషన్ నిబంధనలను సవరిస్తూ చేసిన రాజ్యాంగ విరుద్ధ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.
ఎన్నికల కమిషన్ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే న్యాయస్థానాల్లో విచారించే నిబంధనను తొలగించడం అప్రజాస్వామ్యమని ఇది ప్రజాస్వామ్యం మనుగడకు ముప్పని వారు పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ పేరుతో దేశంలో 13 కోట్లకు పైగా ఓటర్లను తొలగించారని ఇందులో ప్రధానంగ యువత,మహిళలు ఉన్నారని వారు పేర్కొన్నారు.
ముగ్గురితో ఏర్పాటు చేసిన ఎన్నికల కమిషన్ లో పది నెలల కాలంలో 14 సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఇద్దరు మెజార్టీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని ఇతను ఆ పదవిలో కొనసాగే అర్హత కోల్పోయాడని వెంటనే అతన్ని తొలగించాలని డిమాండ్ చేశారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్ముడు ఆశయాలను తుంగలో తొక్కుతుందని ఎందరో మహానుభావులు పోరాడి తెచ్చిన స్వాతంత్రాన్ని అపహస్యం చేస్తుందని భారతదేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందని అధికారం కోసం బిజెపి అన్ని రకాల అడ్డదారులు తొక్కుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఒంటిమిట్ట మండల నాయకులు సాంబయ్య వెంకటయ్య ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పిలో అజ్జయ్య స్వామికి ఘనంగా విశేష పూజలు

**-భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తజనం.**
**- ఆపదలో ఉన్న భక్తులకు తక్షణమే నాగసర్పంలో ప్రత్యక్షమవుతా.**
**- భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు అందజేశారు.**




**కుందుర్పి, అక్టోబర్ 10, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రంలోని కుందుర్పి గ్రామం లో అజ్జయ్య స్వామి ఆలయంలో అమావాస్య రోజు సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టగా, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.
స్వామివారికి సుందరంగా పుష్పాలంకరణ, నిమ్మకాయ హారం, దీపారాధన, పాలాభిషేకం, నిర్వహించి, స్వామివారికి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అజ్జయ్య స్వామిపై తమకున్న అపారమైన భక్తిని చాటుకుంటూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.
విశేష పూజలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అజ్జయ్య స్వామివారిని దర్శించుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని, మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని భక్తులు పేర్కొన్నారు.
ప్రతి ఒక్కరిపై అజ్జయ్య స్వామివారి ఆశీస్సులు ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం పంచిపెట్టారు.

# ఎ.ఎ.ఎన్.ఎమ్ - వి.వి.ఆర్.ఎస్.ఆర్ స్కూల్ ఉపాధ్యాయులకు. రాష్ట్ర స్థాయి పురస్కారాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమొక్రటిక్ వారు రాష్ట్ర స్థాయి గురు పురస్కారోత్సవాల్ని శనివారం శ్రీకాళహస్తిలో నిర్వహించారు.
ఈ విషయాన్ని గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్ - వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఇం మీ స్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి విలేకులకు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన బయాలజీ టీచర్ జి.ఎమ్.సత్యబాబు, తెలుగు ఉపాధ్యాయురాలు జి.నాగకన్య 'విశిష్ట విద్యా ప్రదాత' పురస్కారాలను చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి మరియు అప్సా





రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహనరావు ఇతర ప్రముఖ అతిధుల నుండి అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సత్యబాబు, నాగకన్యను స్కూల్ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణరావు, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకష్ణ, సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కొడాలి వెంకట కష్ణారావు, డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ కుంజుమన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# కోరిన భక్తుల కు కొండంత అండ కుందుర్పమ్మ తల్లి

**కుందుర్పి అక్టోబర్ 10,జనసముద్రం న్యూస్:**



కుందుర్పి గ్రామంలో భక్తుల ఆరాధ్య దైవంగా కుందుర్పమ్మ తల్లి పూజలందుకుంటోంది. కోరిన కోరికలు తీర్చే తల్లిగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా అమ్మవారిని భక్తులు విశ్వసిస్తారు. అమావాస్య రోజు సందర్భంగా అమ్మవారికి ఆకు పూజ,ఒడిబియ్యం, కుంకుమార్చన, దీపారాధన చేసి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది.
కుందుర్పమ్మ తల్లిపై అపారమైన భక్తివిశ్వాసాలు కలిగిన భక్తులు తమ కుటుంబాల సుఖసంతోషాల కోసం, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థిస్తుంటారు. తమ కష్టాలు తొలగి, కోరుకున్న పనులు నెరవేరాలని అమ్మవారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుంటారు. భక్తుల నమ్మకానికి ప్రతీకగా నిలిచిన కుందుర్పమ్మ తల్లి సన్నిధి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.
అమ్మవారి కృపతో తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న భక్తి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కుందుర్పమ్మ తల్లి ఆరాధనలో ప్రత్యేకతను చాటుతున్నాయి.
భక్తుల కొంగుబంగారంగా, మహిమాన్విత తల్లిగా కుందుర్పమ్మను భక్తులు కొలుస్తూ తమ భక్తిప్రపత్తులను చాటుకుంటున్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - చైర్మన్ శ్రీనివాసరావు



సోమవారం నుంచి పునః ప్రారంభం కానున్న తిమ్మాపురం ఎరువుల గోడౌన్ ను సిద్ధం చేస్తున్న సిబ్బంది.



ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్/అక్టోబర్ 10 ఏలూరు జిల్లా/ ద్వారకాతిరుమల**
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలతో గత పదేళ్లుగా మూతపడిన తిమ్మాపురం ఎరువుల గోడౌన్ ను సోమవారం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు.
ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం పరిధిలోని ఈ గోడౌన్ లో అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే వెంకటరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సహకారంతో రైతులకు అవసరమైన యంత్ర పరికరాలను కూడా సొసైటీ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# నరసాపురం నియోజకవర్గం లో అభివృద్ధి పనులు




**మొగల్తూరు అక్టోబర్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా శనివారం నరసాపురం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నియోజకవర్గంలోని లిఖితపూడి, మొగల్తూరు, జగన్నాధపురం, పాతపాడు, కాళీపట్నం తూర్పు, ముత్యాలపల్లి, పేరుపాలెం సౌత్, పేరుపాలెం నార్త్, రామనపాలెం, పసలదీవి, వేములదీవి వెస్ట్ మరియు మర్రితిప్ప తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రవాణా సదుపాయాలను మెరుగుపరచడం మరియు పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా లక్షలాది రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారులు, మినీ గోకులం షెడ్ల పనులకు పలు గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టామని అన్నారు. స్థానికులు దహన సంస్కారాల సమయంలో పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపుతూ లిఖితపూడి, పాతపాడు, కాళీపట్నం తూర్పు, ముత్యాలపల్లి, పేరుపాలెం నార్త్ మరియు రామనపాలెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్మశానవాటికలను బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరికీ తుది వీడ్కోలు అత్యంత గౌరవప్రదంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సున్నితమైన సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఈ స్మశానవాటికలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలను గుర్తించి, ప్రతి గ్రామానికీ మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ, మొగల్తూరు మండలం జనసేన పార్టీ యువత విభాగం అధ్యక్షుడు ఉప్పులూరి రాంబాబు, మొగల్తూరు సొసైటీ అధ్యక్షుడు నిప్పులేటి తారక రామారావు, కూటమి నాయకులు కైలా సుబ్బారావు, మాజీ సర్పంచులు కౌరు ఆదినారాయణ, జోగి రాధాకృష్ణ, కుటమి నాయకులు సరిపల్లి సుబ్బరాజు, నడింపల్లి శ్యామ్, కుక్కల రవి, కొప్పినేని ఏసు, కడలి శ్రీను, ఇందుకూరి శ్రీను రాజు, గడియాల మారుతి,ఎం రాజు, ముత్యాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అడ్డాల సూరిబాబు, అడ్డాల ఏడుకొండలు, ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వాటాల బండి రాజు, కర్రీ దశరథ రాము, మొగల్తూరు గ్రామ ప్రత్యేక అధికారి సిహెచ్ త్రిశూలపాణి, బోనం వెంకట నరసింహారావు,మొగల్తూరు స్వర్ణ గ్రామ అభివృద్ధి అధికారి బొండాడ పరమానందరావు,కొప్పాడనాగరాజు,వాటాల కృష్ణమూర్తి, సత్తినేని వనమాల శ్రీనివాసరావు, జగన్నాధపురం స్వర్ణ గ్రామ అభివృద్ధి అధికారి పొన్నమండ సత్యనారాయణ, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక,న్యాయ సేవలకు గుర్తింపు.

## జగిత్యాల న్యాయవాది మామిడాల పాండు రంగ విఠల్ కు అరుదైన గౌరవం



**(జన సముద్రశీ న్యూస్)జగిత్యాల జిల్లా**
జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల పాండు రంగ విఠల్ కు న్యాయవాద వృత్తిలో విశేష సేవలతో పాటు పలు ట్రస్టులకు అందించిన సేవలను గుర్తిస్తూ చెన్నైలోని కృష్ణ గానసభ ఆడిటోరియంలో శనివారం జరిగిన సోషల్ లీడర్స్ & విజనారీస్ కాంక్లేవ్ 2026లో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ డా:కె.వెంకటేశన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు.
న్యాయవాద వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న పాండురంగ విఠల్‌కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## పేరుపాలెం సౌత్లో శ్రీమత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మొగల్తూరు అక్టోబర్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం కనకదుర్గమ్మ బీచ్లో వేంచేసి ఉన్న శ్రీమత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆవే కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. వారి ఆలయ నిర్వహణ కమిటీ ఆర్థిక సహకారంతో ఆలయాలలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 600 మంది భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని శ్రీమత్యనారాయణ స్వామి వారి ప్రసాదమును స్వీకరించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

## దసరా కాంతులతో కొండలమ్మ ప్రాంగణం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**



దసరా శరన్నవరాత్ర మహోత్సవాలకు జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి ఆలయం విద్యుద్దీపాలతో శోభాయమానంగా మారిపోయింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల ఆధ్వర్యంలో ప్రధాన ఎంఎన్‌కే రహదారిపై ఆలయం వారు ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గా దేవి విద్యుద్దీపాల కటౌట్ భక్తులు, ప్రయాణికుల్ని ఆకట్టుకుంటుంది. ఆ మండపానికి కాంతులు, అమ్మవారి కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌లకు విద్యుద్దీపాలు, అమ్మవార్ల ప్రతిమలు, అనివేటి మండపాలతో పాటు తల్లి సన్నిధి రంగు రంగుల విద్యుద్దీపాల కాంతులీనుతున్నాయి.

## శ్రీ వేంకటేశ్వరుని సన్నిధి భక్తుల కోరిన కోర్కెలకు పెన్నిధి



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ సన్నిధి భక్తుల కోరిన కోర్కెలకు పెన్నిధి అని ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు అన్నారు. స్వామివారిని శనివారం దర్శించుకున్న ఆయన అన్న ప్రసాదాలను స్వీకరించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరాలయానికి వచ్చే భక్తుల రద్దీతో ఈ దేవస్థాన కీర్తి దశదిశలకు వ్యాప్తి చెందుతుందని ఎస్.ఐ సురేష్‌బాబు అన్నారు.

## రూ.40 లక్షల తో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డుకు భూమిపూజా చేసిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**



రామాపురం మండలంలోని సరస్వతిపల్లి గ్రామంలో శనివారం ఉదయం నాయనివారిపల్లి నుండి ఉడుంవారిపల్లి వరకు దాదాపు 40.00 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సిమెంట్ రోడ్డుకు భూమిపూజా చేసిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి“ .సరస్వతిపల్లి గ్రామ ప్రజల సౌకర్యం మేరకు నాయనివారిపల్లి నుండి ఉడుంవారిపల్లి వరకు నూతన సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, వినోద్ రెడ్డి మరియు పలువురు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




## పేదల ఆత్మబంధువు స్వర్గీయ విజయలక్ష్మి
## డోకిపర్రు అభివద్ధికి మెయిల్‌కు బాసటగా నిలిచిన విజయలక్ష్మి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

మండలంలోని డోకిపర్రు సకల మౌలిక వసతులతో అభివద్ధి చెందిందంటే ఆ గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల పాత్ర ఎంతో ఉంది. రోడ్లు, మంచినీరు, గ్యాస్ వంటి సకల మౌలిక వసతులను సమకూర్చటంలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులకే సాధ్యమైంది. కాగా ఆ మెయిల్‌కు తొలినాళ్లలోనే స్వర్గీయ పురిటిపాటి విజయలక్ష్మి బాసటగా నిలిచారు. విజయలక్ష్మి లేకపోయినా...గ్రామంతో పాటు చుట్టుపక్కల చేసిన అభివద్ధి ఆమెను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నాయి. గుడ్లవల్లేరు మండలాన్ని పీ4 పథకం కింద తీసుకోక ముందే మెయిల్ వారు కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ(సీఎస్‌ఆర్) కింద తమ స్వగ్రామం డోకిపర్రును దత్తత తీసుకుని అభివద్ధి చేస్తూ వస్తున్నారు. 20ఏళ్ల క్రితం నుంచే మెయిల్ అధినేత పురిటిపాటి క్రిష్ణారెడ్డి తల్లిదండ్రులు, గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి డోకిపర్రులో పలు సేవా కార్యక్రమాలను పేదలకు చేపట్టి మెయిల్‌కు బాసటగా నిలిచారు. వీరారెడ్డి గ్రామ సర్పంచి కావటంతో గ్రామమంతా ఒకతాటి మీద నడుస్తూ...గ్రామం సమిష్టిగా గ్రామస్తులు సమిష్టిగా అభివద్ధి చేసుకున్నారు. ఆ అభివద్ధిలో విజయలక్ష్మి ముఖ్య పాత్ర వహించారు. ఏ అభివద్ధి కార్యక్రమమైనా గ్రామంలో విజయలక్ష్మి చేతుల మీదుగానే మెయిల్ వారు ప్రారంభించేవారు. ముఖ్యంగా మెయిల్ వారు పేదలకు అందించే



సేవల్లో ఆమె ముఖ్య భూమిక పోషించేవారు.

దివంగత విజయలక్ష్మి చేసిన సేవలెన్నో...

గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ.

వద్ధులకు పింఛన్లు అందజేత.

జెడ్పీ హైస్కూల్లో రూ.5లక్షలతో రోడ్డు, స్కూల్ రిపేర్లు, కరెంట్, ఫ్యాన్లు ఏర్పాటు.

స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం.

ఉచితంగా వాటర్ ప్లాంట్‌లో మంచినీటిని గ్రామస్తులకు పంపిణీ.

గ్రామంలో రోడ్లు వేయటం.

సొంత నిధులతో గ్రామ పంచాయితి భవన నిర్మాణం.

ఎన్నెన్నో అభివద్ధి పనులు...

గ్రామంలో ఇంటింటికీ సురక్షిత మంచినీటి ట్యాప్‌లను ఏర్పాటు చేసి గ్రామంలో 6వేల మంది జనాభాకు రూ.4కోట్ల సొంత నిధులతో మంచినీటి పథకాన్ని నిర్వహిస్తున్నారు. మోడ్రన్ మరుగుదొడ్లను పేద కుటుంబాలకు అందించారు. వివాహాది శుభ కార్యక్రమాలకు కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను చేపట్టారు. గ్రామంలోని 1,500ఇళ్లకు గ్యాస్ ఇచ్చేందుకు 20కిలోమీటర్ల మేరకు పైపులైన్ల నిర్మాణం చేశారు. ఒక్క వంట గ్యాస్ బండకు అయ్యే ఖర్చులో 40శాతం ఖర్చు వినియోగదారులకు ఆదా అయ్యే విధంగా ఈ గ్యాస్‌ను పంపిణీ చేస్తున్నారు.

ఈ విధానం ఉమ్మడి కష్ణాజిల్లాకు కూడా అమలు చేశారు.

అన్ని వర్గాలకు మేలు...

పురిటిపాటి వీరారెడ్డి, మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ ప్రతినిధి, మాజీ సర్పంచి గ్రామంలో రాజకీయ, కుల, మతాలకతీతంగా అడిగిన వారికి లేదనకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా డోకిపర్రును ఆనాడు దత్తత తీసుకోవటం జరిగింది. గ్రామంలో అభివద్ధి పనుల కోసం గ్రామస్తులు అందరూ కలిసి కషి చేస్తున్నారు. విజయలక్ష్మి సేవల్లో పేదలకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది.

గ్రామాభివద్ధిలో సమిష్టి సహకారం...

పురిటిపాటికష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు(మెయిల్, సుధారెడ్డి పౌండేషన్ అధినేతలు)

ఇప్పట్లో నిర్వహిస్తున్న పీ4 పథకంతో పాటు సీఎస్‌ఆర్ కింద విజయలక్ష్మి ఆశీస్సులతో అందరి సహకారంతోనే గ్రామాభివద్ధి సాధిస్తున్నాం. మహిళల ఇబ్బందులను దష్టిలో పెట్టుకునే ఇంటింటికీ గ్యాస్, కుళాయిలను అందించాం. గ్రామంలో అందరూ పరిపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఉండేందుకు మా తరఫున ఎలాంటి సహాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాం.

## లక్కిరెడ్డిపల్లి మండలంలో పలు చోట్ల రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించిన లక్ష్మీప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**

లక్కిరెడ్డి పల్లె మండలంలో శనివారం రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా పలుచోట్లా సీసీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె టౌన్ నందు వేంపల్లి రాయచోటి మెయిన్ రోడ్డునుండి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వీధిలో సిసి రోడ్డు అలాగే ఉర్దూ పాఠశాల వరకు సిసి రోడ్డు 40 లక్షల వ్యయంతో , పందిళ్ళపల్లి గ్రామం కొక్కంటి వాండ్ల పల్లెలో 14 లక్షల వ్యయంతో కస్తూ రాజు గారి పల్లె గ్రామం దేవలంపల్లి నందు తొమ్మిది లక్షల వ్యయంతో నిర్మాణం పనులకు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పూజా కార్యక్రమంలో టెంకాయ కొట్టి ప్రారంభించాడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతోమన మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని పేర్కొన్నారు ముఖ్యంగా లక్కిరెడ్డిపల్లె మండలంలో ఈ రెండున్నర సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మన రాంప్రసాద్ రెడ్డి కృషితో పూర్తి చేశామని అలాగే భవిష్యత్తులో కూడా లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి మండలంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు ఇప్పటికే కోటను ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి లక్కిరెడ్డిపల్లి మండలం లో ఎన్నో పల్లెలకు సిసి రోడ్లు నిర్మించామని ఇప్పుడు నిర్మిస్తున్నామని మన నాయకులు కార్యకర్తలు కూటం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనినాయకులకుకార్యకర్తలకు సూచించాడు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎం డి షఫీ నాయక్, జడ్పీటిసి అంబాబత్తిన రెడ్డయ్య, మాజీ ఎంపీపీ తిమ్మిరెడ్డిగారి ఉమాపతి రెడ్డి, మండల క్లస్టర్ సుంకారపు జయరాం, డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు దేవనాథరెడ్డి, వెంకటరామరాజు, , గురుస్వామి రమణ, అనంతపురం గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, మాజీ మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, రమ్య రాయల్ మండ్ల రామాంజనేయులు, కావలి కిరణ్, చింతకుంటపల్లి బాబు, నాగరాజు, ఆదిమూలం రెడ్డి శేఖర్, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, , వట్టికల్ల రమణ, గంట వెంకటకృష్ణ, కట్టమీద ఆంజనేయులు, జానకి డు ఆంజనేయులు,బోనాల ధన, బాలే రెడ్డయ్య, బిజెపి కృష్ణయ్య, భాస్కరరెడ్డి రమణ,,మల్లి, రాజు, తదితరులు పాల్గొన్నారు

## నేడు బాలా త్రిపుర సుందరీదేవిగా దర్శనమివ్వనున్న కొండలమ్మ

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారు ఆదివారం భక్తులకు త్రిపుర సుందరీదేవిగా దర్శనమివ్వనున్నారు. ఈ విషయాన్ని ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తలు శనివారం విలేకరులకు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా దేవస్థానంలో శానిటేషన్, త్రాగు నీరు, ప్రసాదం ఏర్పాటు చేయిటమైనదని చెప్పారు.

కొండలమ్మకు ఎమ్మెల్యే రాము పట్టు వస్త్రాలు...

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ఆదివారం ఉత్సవాలకు కలశ స్థాపన కార్యక్రమం జరుగునని చైర్మన్ మోహన్, ఈఓ కొండలరావు తెలిపారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే రాము నూతన పట్టు వస్త్రములు సమర్పించనున్నారని చెప్పారు.

తొలుత అమ్మవారి సన్నిధిలో గణపతిపూజ, పుణ్యహవాచన, పీఠార్చన, దీక్షాధారణ, సహస్ర



నామార్చన,అగ్నిప్రతిష్టాపన,సమస్తకార్యజయమున కు, నవగ్రహ దోష పరిహారమునకు, శ్రీ లక్ష్మీ గణపతి సహిత నవగ్రహ హవనములు, శ్రీ అమ్మవారిమూలమంత్రహవనములు చేపట్టనున్నట్లు చెప్పారు. అమ్మవారి సన్నిధిలో భజన, కూచిపూడి నత్య ప్రదర్శన, పౌరాణిక నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమములు జరుగునని తెలిపారు.

అమ్మవారికి ఊంజల్ సేవ, పంచ హారతులు, మంత్ర పుష్పములు, చతుర్వేదస్వస్తి జరుగునని ఈఓ



కొండలరావు, చైర్మన్ మోహన్, ధర్మకర్తలు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాముచే ప్రారంభం...

కొండలమ్మ సన్నిధిలో రూ.కోటితో కాలక్షేప మండపాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని ఆదివారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. నిర్మించిన ఆ భవన ప్రారంభ ఏర్పాట్లను చైర్మన్ మోహన్‌తో పాటు ధర్మకర్తలు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతులపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ పరిశీలించారు.

# జెడ్పీ చైర్మన్ రేసులో మాజీ ఎమ్మెల్యే వంటేరు..?

**- బీద, విపిఆర్ ఆశీస్సులు**

**- కావలి, ఉదయగిరి నియోజక వర్గాల్లో మంచి పట్టు**

**నెల్లూరు, అక్టోబర్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి .**

స్థానిక సంస్థల ఎన్నికల వేడి జిల్లాలో ప్రారంభమైంది.. అధికార, ప్రతిపక్ష పార్టీలు జెడ్పీ చైర్మన్ అభ్యర్థుల వేటలో ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ ఈ సారి ఎలాగైనా జెడ్పీ పీఠాన్ని కైవశం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. దాంతో గట్టి అభ్యర్థి కోసంఅన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.

**జెడ్పీ చైర్మన్ గా పేరు పరిశీలన**

తెలుగుదేశం పార్టీ నుంచి నెల్లూరు జెడ్పీ చైర్మన్ అభ్యర్థిగా వంటేరు పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి వంటేరు అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపినట్లు సమాచారం. పార్టీ అధిష్టానం నుంచి వంటేరురు ఆశీస్సులు అందినట్లు తెలిసింది. వంటేరు ఇటీవల మంత్రి లోకేష్ ను కూడా కలిసినట్లు తెలిసింది. కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో మంచి వట్టు ఉంది. ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి, కలిగిరి, కొండాపురం, కావలి నియోజకవర్గంలోని కావలి



ఏదో ఒక చోట నుంచి ఆయన పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. జలదంకి ఆయన సొంత మండలం. అక్కడ నుంచి పోటీ చేస్తే సునాయానంగా గెలుపు అవకా శాలుంటాయని చెబుతున్నారు. ఆర్థికపరమైన అంశాలు, సిఎం చంద్రబాబుతో , ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్పీ వేమిరెడ్డి ఆశీస్సులు వంటేరుకు కలిసి వచ్చి జెడ్పీ చైర్మన్ గా బరిలోకి దిగుతారు విస్తృతంగా సాగుతోంది.

**వివాదరహితుడు.**

1994లో ఆయన తెలుగుదేశం పార్టీ నుంచి కావలి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో రాష్ట్రంలో టిడి అధికారంలోకి వచ్చింది. అప్పటి సిఎం చంద్రబాబు నాయుడుతో వంటేరు సత్సంబంధాలు ఉండటం వల్ల ఆర్టీసీ రీజియన్ చైర్మ పదవి దక్కింది . ఆర్టీసీ రీజియన్ చైర్మన్ గా ఎన్నో రీజియన్ పరిధిలో ఎన్నో సంస్కరణ లు చేపట్టారు. తర్వాత 1999లో జరిగి ఎన్నికల్లో ఓటమి ఎరుగనినేత అప్పటి ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డిని ఓడించి కావలిలో చరిత్ర సృష్టించారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. వివాదాలకు దూరంగా ఉండేవారు.

**రెండుసార్లు ఎంపిగా**

తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని సమయంలో వంటేరు రెండుసార్లు ఎంపీ గా పోటీ చేసి ఓడిపోయారు. అయినా పార్టీని వీడకుండా అంటిపెట్టుకునే ఉన్నారు. అయితే గత ఐదేళ్లలో ఆయన పార్టీ కార్యక్రమాలక దూరంగా ఉన్నా ప్రజల్లోనే ఉన్నారు. సిఎం చంద్రబాబుతో సత్సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి పేరు టిడిపి అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆత్మకూరు గడ్డపై మరో విద్యా మణిహారం ఆవిష్కరణకు మంత్రి ఆనం ప్రత్యేక కృషి.

**నెల్లూరు, అక్టోబర్ 10 జనసముద్రం జిల్లాప్రతినిధి**

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఆత్మకూరు ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను అందించాలనే సంకల్పంతో మరో ప్రతిష్ఠాత్మక విద్యా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టే దిశగా చర్యలు చేపట్టారు.

ఇందులో భాగంగా సంగం మండల పరిధిలో జాతీయ రహదారి సమీపంలోని తరుణవాయి వద్ద లగడపాటి ఫౌండేషన్ సహకారంతో గతంలో నిర్మించినభవనాలు, ఇతర మౌలిక సదుపాయాలతో కూడిన సుమారు రూ.100 కోట్లకు పైగా విలువైన ఆస్తులనుప్రజాప్రయోజనాలకోసంవినియోగించేందు కు మంత్రి ఆనం ప్రత్యేక కార్యాచరణ

రూపొందించారు.ఈ ప్రాంగణంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో పాటు ఇతర విద్యా, సాంకేతిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఆత్మకూరు ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది మంత్రి ఆనం ప్రధాన సంకల్పం.

మంత్రి ఆనం సంకల్పానికి బిర్లా గ్రూప్ చేయూత.

సంగం ఐటీఐ అభివృద్ధికి రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులు..

సంగం ఐటీఐ కోసం రూ.5 కోట్లతో నూతన భవన బ్లాక్ నిర్మాణానికి బిర్లా గ్రూప్ సంసిద్ధత

లగడపాటి ఫౌండేషన్ భవనాలను పరిశీలించిన



పరిశీలించిన బిర్లా గ్రూప్ ప్రతినిధులు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో సమావేశంశ్రీ, త్వరలో నిర్మాణ పనుల ప్రారంభానికి సన్నాహాలు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా సంగం మండలంలో ఏర్పాటు చేయనున్న ఐటీఐ విద్యాసంస్థ అభివృద్ధికి బిర్లా గ్రూప్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత( సిఎస్ఆర్)నిధుల నుంచి రూ.5 కోట్లు

సమకూర్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది.ఈ నిధులతో సంగం ఐటీఐ విద్యాసంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలతో కూడిన ఒక పూర్తిస్థాయి నూతన భవన బ్లాక్ను నిర్మించి అందించేందుకు సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చారు.ఈ నేపథ్యంలో శనివారం ముంబై నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన బిర్లా గ్రూప్ ప్రతినిధులు జాతీయ రహదారి సమీపంలో ఐటీఐ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న భవనాలు, స్థల విస్తీర్ణం, మౌలిక వసతులు, అదనపు భవన నిర్మాణానికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు.అనంతరం నెల్లూరులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో బిర్లా గ్రూప్ ప్రతినిధులు అరుణ్ సింగ్ మరియు జయదేవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభ్యర్థన మేరకు సంగం ఐటీఐ అభివృద్ధికి రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఒక పూర్తిస్థాయి భవన బ్లాక్ నిర్మించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్కు తెలియజేశారు.నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన కార్యాచరణ, సాంకేతిక అంశాలు, సంబంధిత శాఖల సమన్వయంపై చర్చించారు.

మంత్రిఆనంరామనారాయణరెడ్డి మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టును త్వరితగతిన కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఆత్మకూరు ప్రాంత యువతకు సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మరింత చేరువ చేయాలన్న మంత్రి ఆనం లక్ష్యంలో ఈ ఐటీఐ ఏర్పాటు మరో కీలక మైలురాయిగా నిలవనుంది.విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడంతో పాటు ఆత్మకూరు నియోజకవర్గాన్ని విద్యా, ఉపాధి రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి ఆనం చేస్తున్న కృషికి పారిశ్రామిక సంస్థల సహకారం తోడవుతోంది.

ఈ పరిశీలన, సమావేశ కార్యక్రమాల్లో సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు, ఐటీఐ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు

**- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం**

**- ధన్యవాదాలు తెలియజేసిన దుర్గారావు**

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ (వెనుకబడిన తరగతులు) రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల శాతాలను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజేష్ రంజన్ నేతృత్వంలోని కమిషన్ అందించిన నివేదిక, సిఫార్సుల ఆధారంగా మొత్తం 8 విభాగాల్లో (కేటగిరీలలో) రిజర్వేషన్ల శాతాన్ని కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

కేటగిరీల వారీగా బీసీ రిజర్వేషన్ల వివరాలు:

మేయర్ పదవులు: 35.29%,మున్సిపల్ ఛైర్మన్ పదవులు: 33.02%,,అర్బన్ వార్డులు: 32.78%,

సర్పంచ్ స్థానాలు: 27.95%,,పంచాయతీ వార్డులు: 26.73%,,ఎంపీటీసీ (ఎంపీటీసీ) స్థానాలు: 25.55% ,ఎంపీపీ (ఎంపీపీ) పదవులు: 24.60%,,జడ్పీటీసీ (జడ్పీటిసి) స్థానాలు: 24.60%,,జడ్పీ ఛైర్మన్ పదవులు: 23.08%,,స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన, నిబంధనలకు అనుగుణంగా న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేందుకే రాజేష్ రంజన్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేటాయింపులు చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత ఊపందుకోనుంది.

బీసీలకు గత ప్రభుత్వం వెన్నుపోటు, ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం బీసీలకు కూడా స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించినందుకు మా బీసీల తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, బీసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలింగ్ స్టేషన్ల పరిశీలన..





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.10.**

స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో మండలంలోని పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేస్తున్నారు. శనివారం మండలంలోని డోకిపర్రు, పెదపాలెం వంటి పోలింగ్ కేంద్రాలను తన పోలీస్ సిబ్బందితో కలిసి గుడ్లవల్లేరు ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు పరిశీలించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వివాద రహితంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రయత్నించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామని ఎస్.ఐ సురేష్‌బాబు పేర్కొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం



**జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/ అక్టోబర్ 10 /ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు రూ.2,01,232 విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెం బొమ్మిడి గ్రామానికి చెందిన యాతం అన్నపూర్ణ కుటుంబ సభ్యులు రూ.1,00,116, తూర్పుగోదావరి జిల్లా దూబచర్లకు చెందిన జామి యశ్వంత్ సాయి రామ్ పవన్ కుటుంబ సభ్యులు రూ.1,01,116 ను శనివారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఏఈవో నటరాజురావు , సూపరెంటెంట్ జి .సుబ్రహ్మణ్యం దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram